జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, [illegible] ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 14 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 273 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ప్రజల్లోకి వెళ్లండి

- అమలు చేసిన ప్రతి హామీని వివరించండి
- మంత్రులు, ఎంపీలు, పార్టీ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- ఏడాది పాలన విజయాలను, సూపర్-6 హామీలు దాదాపు అమలు చేశామనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- "అమలు చేసిన ప్రతి హామీని ప్రజలకు వివరించాలి





**అమరావతి**

ఈనెల 23 నుంచి పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్లి.. అమలు చేసిన ప్రతి హామీని వివరించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎంపీలు, పార్టీ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాది పాలన విజయాలను, సూపర్-6 హామీలు దాదాపు అమలు చేశామనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. "అమలు చేసిన ప్రతి హామీని ప్రజలకు వివరించాలి. చేసిన మంచిని చెప్పుకోవడంలో విఫలం కాకూడదు. పార్టీ సంస్థాగత కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలి. యోగాంధ్ర ప్రభుత్వం కార్యక్రమమైనా.. పార్టీ నేతలూ భాగస్వాములై విజయవంతం - మిగతా3లో





## తల్లికి వందనంపై వైసీపీ తప్పుడు ప్రచారం మానాలి. లేదంటే

- 'వైసీపీ ప్రచారం చేస్తున్నట్టుగా రూ. 2 వేలు నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి
- లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలి
- అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు
- నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు
- ప్రజలందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి
- తల్లికి వందనం అర్హులు ఎంత మంది ఉంటే అంత మందికీ లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**ఇంటర్నెట్ డెస్క్**

'తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు' అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. - మిగతా3లో



## అందుకే నాకు మంటలు అంటుకోలేదు

- విమాన ప్రమాద మృత్యుంజయుడు విశ్వాస్
- "నేను విమానం నుంచి దూకలేదు
- టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది
- నా సీటు విరిగిపోవడంతో దూరంగా ఎగిరిపడ్డా



## ఎయిరిండియా పెను విషాదం.. డీజీసీఏ కీలక నిర్ణయం

- తక్షణమే ఎయిర్‌లైన్స్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో తనిఖీలు చేపట్టాలి
- ముఖ్యంగా బోయింగ్ విమానాల్లోని 787 విమానాల్ని పరిశీలించాలి


## వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ పనితీరు అద్భుతం



- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాయకులు పై తప్పుడు కేసులో బనాయిస్తోంది.
- ఒక్కొక్కరి పైన 10 కేసులు తక్కువ పెట్టడం లేదు
- పార్టీ నాయకుల్ని కార్యకర్తలని వేధించాలన్న లక్ష్యంతోనే అక్రమ కేసులతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది
- మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు

**గుంటూరు**

తమ పార్టీ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం అక్రమంగా బనాయిస్తున్న కేసుల విషయంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తోందని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ప్రశంసించారు. శుక్రవారం గుంటూరులో జిల్లా వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సదస్సు నిర్వహించారు. ఇందులో అంబటి రాంబాబు, పోతిన మహేష్, - మిగతా3లో



## విమాన ప్రమాదం.. సహాయక చర్యలకు అండగా ఉంటాం

- సాధ్యమైనంత వరకూ అన్నివిధాలా సాయం చేయడానికి సిద్ధంగా ఉంది
- బాధితులకు జరిగిన నష్టాన్ని తట్టుకునే శక్తిని ఇవ్వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం"
- రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ

## పేర్ని నాని పాపం పండింది.. ఇక వదిలేది లేదు

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

ఐదేళ్లు ప్రజలను పీక్కుతిని నేడు పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు

పేదలపై ప్రేముంటే 6,400 టిడ్కో ఇళ్లు ఎందుకు ఇవ్వలేదు





**విజయవాడ**

వైకాపా నేత పేర్ని నాని పాపం పండిందని.. ఇక వదిలేది లేదని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఐదేళ్లు ప్రజలను పీక్కుతిని నేడు పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు. 2023లో బదిలీ అయిన తహశీల్దార్ 2024లో పట్టాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పేదలపై ప్రేముంటే 6,400 టిడ్కో ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సీఆర్‌జెడ్ భూముల్లో పట్టాలివ్వడాన్ని కోర్టులే తప్పుబట్టాయని గుర్తు చేశారు. 2006లో బందరు పోర్టుని అమ్మేసేందుకు పేర్ని నాని ప్రయత్నించారని - మిగతా3లో



## పరిస్థితి చేయిదాటకముందే ఒప్పందానికి రండి..

- దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదు
- తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు అవకాశం తర్వాత అవకాశం ఇస్తూ వస్తున్నాం
- ఇరాన్‌లో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారు

## ఏపీలో పిడుగులతో కూడిన వర్షాలు

- ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు
- రేపు చాలా ప్రాంతాల్లో మేఘావృతం, పిడుగులతో వానలు
- కొన్నిచోట్ల తేలికపాటి నుండి మోస్తరు, అక్కడక్కడా భారీ వర్షాలు
- మరో రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ సూచన



## షర్మిళకు సొంత పార్టీలోనే సెగ?

- వైఎస్ షర్మిల వ్యవహారశైలి నేతలకు ఎవరికీ నచ్చడం లేదు

**కడప**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు సొంత పార్టీ నేతల నుంచి సెగ పుడుతుంది. వైఎస్ షర్మిల వ్యవహారశైలి నేతలకు ఎవరికీ నచ్చడం లేదు. ప్రాంతీయ పార్టీ తరహాలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లోనూ అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలనుకోవడమే ఆమెకు సొంత పార్టీలో శత్రువుల సంఖ్య పెంచేలా చేస్తుంది. వైఎస్ షర్మిల కేవలం ఒక అజెండాతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టంగా అర్థమవుతుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. కేవలం జగన్ తో పాటు ఆ పార్టీ నేతలపై నిత్యం విమర్శలు చేస్తూ కాలంగడిపేస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వదిలేసి అధికారంలోని లేని పార్టీపై విమర్శలు చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ మరింత ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదముందని ఇప్పటికే హైకమాండ్ కు ఫిర్యాదులు వెళ్లారు, అధికార పార్టీని ఏమనకుండా... వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విమర్శలు చేస్తే ఎవరూ పట్టించు కోరు. కానీ అధికారంలో లేనప్పుడు కూడా విమర్శలు చేయడం, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నట్లు కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కూటమితో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకున్నారన్న విషయాన్ని వైఎస్ షర్మిల గమనిస్తున్నారా? - మిగతా3లో





## రైల్వే జోన్, స్టేషన్‌కు మహర్దశ

- విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి
- స్టేషన్ పునర్నిర్మాణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయి.

## 'సుప్రీం తీర్పు'.. చంద్రబాబుకు చెంపపెట్టు

- నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు గట్టిగా బుద్ధిచెప్పింది
- ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం.
- ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు
- చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు
- వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు.



# పరిస్థితి చేయిదాటకముందే ఒప్పందానికి రండి

ఇరాన్‌తో అణు సమస్యను దౌత్య మార్గాల్లో పరిష్కరించుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఇప్పటికే ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా అణు ఒప్పందంపై ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని.. ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని హెచ్చరించారు. పరిస్థితి చేయి దాటకముందే తమతో చర్చలు జరపాలని ఇరాన్‌కు ట్రంప్ సూచించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల అనంతరం ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు అవకాశం తర్వాత అవకాశం ఇస్తూ వస్తున్నామని గుర్తుచేశారు. తమతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ఎన్నిసార్లు సూచించినా టెహ్రాన్ అంగీకరించలేదని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని అత్యుత్తమ, అత్యంత ప్రాణాంతకమైన సైనిక పరికరాలను అమెరికా తయారు చేస్తోందని, అందులో చాలామటుకు ఇజ్రాయెల్ వద్ద ఉన్నాయని ట్రంప్ వెల్లడించారు. వాటిని ఎలా ఉపయోగించాలో కూడా ఇజ్రాయెల్‌కు తెలుసని, ఆ తర్వాత పరిస్థితి తాను ఊహించిన దానికంటే దారుణంగా ఉంటుందని హెచ్చరించారు.

ఇరాన్‌లో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారని, భారీ విధ్వంసం జరిగిందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మారణహోమం మరింత దారుణంగా మారడానికి కొంత సమయం పడుతుందని, పరిస్థితులు చేయి దాటకముందే ఇరాన్ తమతో అణు ఒప్పందం చేసుకోవాలని సూచించారు.



తాను చెప్పినట్లు చేస్తే ఇక మరణాలు, విధ్వంసాలు ఉండవని తెలిపారు. కాగా ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న తాజా ఉద్రిక్తతలవల్ల పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇరాన్ న్యూక్లియర్ ప్లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్‌అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ హుస్సేన్ సలామీ మృతి చెందారు. ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బఘేరి కూడా మరణించారు. ఇరాన్ అణు లక్ష్యాలను దెబ్బతీసేందుకు 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు శుక్రవారం ప్రకటించారు.

## అందుకే నాకు మంటలు అంటుకోలేదు



**ఇంటర్నెట్ డెస్క్:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. "నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడంతో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదు" అని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా డీడీ న్యూస్ మీడియాతో మాట్లాడారు.

ఆసుపత్రిలో విశ్వాస్ కుమార్‌ను పరామర్శిస్తున్న ప్రధాని మోదీ

"అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది" అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటులో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## ఎయిరిండియా ప్రమాదం.. దొరికిన బ్లాక్ బాక్స్



**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్(గుజరాత్) ఎయిరిండియా విమాన ప్రమాద విచారణలో పురోగతి చోటు చేసుకుంది. ఘటనా స్థలం నుంచి బ్లాక్ బాక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో మరిన్ని కీలక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది. అంతకు ముందు.. బ్లాక్‌బాక్స్ దొరికిందంటూ ప్రచారం జరగ్గా.. అధికారులు కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ఎయిరిండియా బోయింగ్ 787-8 విమానం కూలిన బీజే మెడికల్ కాలేజీ బిల్డింగ్‌పై ఆరంజె కలర్‌లో ఉన్న బ్లాక్ బాక్స్ లభ్యమైంది. ఏ171 బ్లాక్ బాక్స్ బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, బ్లాక్ బాక్స్‌ను విశ్లేషించే పనిలో నిమగ్నమయ్యారు. కాగా, ఈ బ్లాక్ బాక్స్‌లో సీవీఆర్, ఎఫ్‌డీఆర్ భాగాలుంటాయి. వీటిల్లో విమాన డేటా రికార్డింగ్, వేగం, ఎత్తు గురించి తెలుసుకునే అవకాశం ఉంది. సీవీఆర్‌లో రికార్డయిన చివరి రెండు గంటల పైలెట్, కోపైలెట్‌ల మధ్య సంభాషణ వినొచ్చు. గురువారం మధ్యాహ్నం లండన్ వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలి.. పేలిపోయింది. ఘటనలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో పాటు జనావాసాలపై కూలి మరో 24 మంది మొత్తం 265 మంది మరణించారు. విమానంలోని ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు ఈ కేసును ప్రత్యే బృందం దర్యాప్తు జరుపుతోంది.

## దశాబ్దాల శత్రుత్వం.. 'అణుబూచి' సాక్షిగా భగ్గు మంది



**ఇంటర్నెట్‌డెస్క్:** ఇజ్రాయెల్ అన్నంత పని చేసింది. ఇరాన్‌పై దాడి చేస్తామంటూ గత కొన్నాళ్లుగా చెప్పుకొచ్చిన టెల్ అవీవ్.. శుక్రవారం ఇరాన్‌లోని అనుమానాస్పద అణు కేంద్రాలు, శాస్త్రవేత్తలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. ఐఆర్‌జీసీ అధిపతి మేజర్ జనరల్ హొస్సేన్ సలామీ, న్యూక్లియర్ సైంటిస్టు డాక్టర్ ఫెరెయుద్దీన్ అబ్బాసీ, షహిద్ బెహ్షీ విశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ, డీన్ డాక్టర్ అబ్దుల్ హమీద్ మినౌచెహర్ తదితర ప్రముఖులను మట్టుబెట్టింది. అసలు ఈ రెండు దేశాలకు ఎందుకీ శతృత్వం ఎప్పటి నుంచి ఇది నడుస్తోంది?

### దశాబ్దాల శత్రుత్వం

ఈ రెండు దేశాల మధ్య శత్రుత్వం ఈనాటిది కాదు.. దశాబ్దాల కాలం నుంచి కొనసాగుతోంది. 1979లో ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను ఇరాన్ ప్రధాన శత్రువులుగా గుర్తించింది. అయితే, ఇది ఇరాన్ చివరి షా మహ్మద్ రెజా పహ్లా నిర్ణయం మాత్రమే. ఆ తర్వాతి కాలంలోనూ ఆ శత్రుత్వం కొనసాగింది. టెహ్రాన్ అణ్వాయుధాలను ఉత్పత్తి చేస్తోందని ఇజ్రాయెల్ గత 20 ఏళ్లుగా ఆరోపిస్తూనే ఉంది. అయితే శాంతియుత ప్రయోజనాల కోసమే అణు కార్యక్రమం చేపడుతున్నట్లు ఇరాన్ చెప్పుకొస్తోంది. మరోవైపు ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఏఈఏ) మాత్రం ఇరాన్ దగ్గర అణ్వాయుధాల ఉత్పత్తికి తగినంత యురేనియం నిల్వలు ఉన్నట్లు గతంలోనే హెచ్చరించింది. 2003 వరకు ఆ దేశం వ్యవస్థీకృత అణ్వాయుధ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐఏఈఏ తోపాటు పాశ్చాత్యదేశాలు కూడా నొక్కి చెప్పాయి. ఇరాన్ మాత్రం.. అలాంటిదేమీ లేదని చెబుతూనే.. అణ్వాయుధాల తయారీకి అవసరమైన యురేనియం నిల్వలను అభివృద్ధి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే ఆ దేశం నుంచి ముప్పు పొంచి ఉందని గ్రహించిన ఇజ్రాయెల్.. అణుకేంద్రాలే లక్ష్యంగా దాడులకు దిగింది.


### బలహీన పడిన యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్

గతంలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడులకు దిగనప్పటికీ.. 40 ఏళ్లుగా ఆ దేశంతో పరోక్షంగా యుద్ధం చేస్తూనే ఉంది. ఉగ్రవాద అనుబంధ గ్రూప్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి.. ఇజ్రాయెల్‌పైకి ఉసిగొల్పుతోంది. గాజాలో హమాస్, లెబనాన్‌లో హెజ్‌బొల్లా, యెమెన్‌లో హూతీలు, ఇరాక్, సిరియాలో మిలిషియా సంస్థలు ఆ కోవకు చెందినవే. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు దాడి చేసిన తర్వాత 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్' క్రమంగా బలహీనపడటం మొదలైంది. హమాస్ ఉగ్రవాదుల నిర్మూలనే లక్ష్యంగా ఇజ్రాయెల్ యుద్ధం ప్రకటించి.. వారి స్థావరాలను నేలమట్టం చేసింది. సొరంగాలను సైతం వదల్లేదు. వారికి మద్దతుగా లెబనాన్ నుంచి హెజ్‌బొల్లా దాడులకు పాల్పడ గా.. వారి మౌలిక వసతులను సైతం ఇజ్రాయెల్ దెబ్బతీసిం ది. ఈ తరహా చర్యలతో ఉగ్రనెట్‌వర్క్ బలహీన పడింది.

### ఇప్పటికే ఆలస్యమైందా?

ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందని ఎప్పుడో గ్రహించిన ఇజ్రాయెల్.. అనువైన సమయం కోసం వేచి చూసింది. ఓ వైపు ఉగ్రనెట్‌వర్క్ బలహీనపడటం, మరోవైపు అణు కార్యక్రమానికి సంబంధించి అమెరికా చేస్తున్న ప్రతిపాదనలను ఇరాన్ పదే పదే తిరస్కరించడం ఇజ్రాయెల్‌కు బాగా కలిసి వచ్చాయి. ఈ సమయంలో దాడి చేస్తే, అమెరికా నుంచి ఇరాన్‌కు మద్దతు ఉండదు. పైగా, పరోక్షంగా అగ్రరాజ్యం ఇజ్రాయెల్‌కు సాయం చేస్తుంది. వీటితోపాటు టెహ్రాన్ భారీ మొత్తంలో యురేనియం నిల్వలను సమకూర్చుకోవడం ఇజ్రాయెల్‌ను ఒకింత భయానికి గురి చేసింది. అణ్వాయుధాలను ఉత్పత్తి చేసి.. తమ దేశంపై ప్రయోగిస్తుందన్న భయంతో ముందుగానే ఆయా కేంద్రాలను నేల మట్టం చేయాలని నిర్ణయించి.. దాడులకు దిగింది. ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పష్టం చేశారు. ' మా మనుగడను సవాల్ చేసే ఇరాన్ ముప్పును తిప్పికొట్టేందుకే ' ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టాం' అని నెతన్యాహు బహిరంగ ప్రకటన చేశారు. ఇప్పటికే ఆలస్యమైందని, ముప్పును పూర్తిగా తొలగించేంత వరకు ఆపరేషన్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్ కూడా ప్రతిదాడులు ప్రారంభించింది. భారీ సంఖ్యలో డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఇంకెన్నాళ్లు కొనసాగుతాయో చెప్పలేని పరిస్థితులు తలెత్తాయి. ఇప్పటికే రెండు యుద్ధాలతో సతమతమవుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తాజా పరిస్థితులు ఇంకెలాంటి ప్రభావం చూపిస్తాయోనని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎయిరిండియా పెను విషాదం.. డీజీసీఏ కీలక నిర్ణయం



**ఢిల్లీ:** ఎయిరిండియా బోయింగ్ 787-8 విమాన ప్రమాదంతో భారత పౌర విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. తక్షణమే ఎయిర్‌లైన్స్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో తనిఖీలు చేపట్టాలని సూచించింది. ముఖ్యంగా బోయింగ్ విమానాల్లోని 787 విమానాల్ని పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బోయింగ్ విమానాల్ని పరిశీలించిన వెంటనే నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. గురువారం గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లబాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787%-%8 డ్రీమ్‌లైనర్ ఏఐ171 విమానం టేకాఫైన 39 సెకన్లలోనే కుప్పకూలింది. వందల మందిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన తర్వాతే డీజీసీఏ తక్షణ చర్యలకు ఉపక్రమించింది.

## అమెరికాలో తప్పిన ఘోర విమాన ప్రమాదం

### ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఒక్కసారిగా అదుపు తప్పిన విమానం




**న్యూ ఢిల్లీ :** అమెరికాలో ఘోర విమాన ప్రమాదం తప్పింది. బోస్టన్‌లోని లోగాన్ అంతర్జాతీయ విమానాశ్ర యంలో రన్‌వేపై ఓ విమానం అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. అయితే, పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. జెట్‌బ్లూ సంస్థకు చెందిన 312 విమానం షికాగో నుంచి బోస్టన్‌లోని లోగాన్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చింది. ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఒక్కసారిగా అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై జెట్‌బ్లూ సంస్థ స్పందించింది. విమానం ల్యాండింగ్ తర్వాత రన్‌వే నుంచి పక్కకు దూసుకెళ్లినట్లు పేర్కొంది. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది. కాగా, గురువారం మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 265 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఆపరేషన్ రైజింగ్ లయన్.. నటాంజ్ అణు శుద్ధీకరణ కేంద్రంపై దాడి..

# రేడియేషన్ లేదన్న ఐఏఈఏ



**టెహ్రాన్ :** ఆపరేషన్ రైజింగ్ లయన్‌లో భాగంగా ఇరాన్ అణ్వాయు స్థావరాలపై ఇజ్రాయిల్ అటాక్ చేసింది. అణ్వాయుధాలను తయారు చేస్తున్న ఇరాన్ ఆగడాలను ఆపాలన్న ఉద్దేశంతో ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది. అయితే ఇరాన్‌లో ఉన్న పలు అణు కేంద్రాలపై దాడి చేశారు. దాంట్లో నటాంజ్ అణు శుద్దీకరణ కేంద్రంపై కూడా ఇజ్రాయిల్ అటాక్ చేసింది. ఆ కేంద్రంపై పలుమార్లు తీవ్రంగా దాడి చేసినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. నటాంజ్‌లో అణు శుద్ధీకరణ జరుగుతున్నది. ఇక్కడ అండర్‌గ్రౌండ్‌లో న్యూక్లియర్ సైట్ ఉన్నట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఇరాన్‌లోని ఫోర్డోలో కూడా మరో అండర్‌గ్రౌండ్ న్యూక్లియర్ సైట్ ఉంది. నటాంజ్ కేంద్రం నుంచి భారీ స్థాయిలో నల్లటి పొగ వస్తున్న విజువల్స్ రిలీజ్ అయ్యాయి. అయితే ఏ మేరకు డ్యామేజ్ జరిగిందన్న దానిపై క్లారిటీ లేదు. ఇరాన్‌పై జరిగిన దాడుల్లో పలువురు మృతిచెందినట్లు తెలుస్తోంది. దేశ రాజధాని టెహ్రాన్ కేంద్రంగా కూడా బాంబుల వర్షం కురిసింది. కేవలం ఇరాన్ అణ్వాయుధ ప్రోగ్రామ్ లక్ష్యంగా ఇజ్రాయిల్ మిలిటరీ దాడులకు దిగింది. ఇరాన్ వద్ద 15 అణు బాంబులకు కావాల్సినంత శుద్ధి చేసిన యురేనియం ఉన్నట్లు ఇజ్రాయిల్ ఆరోపిస్తున్నది. అయితే ప్రపంచ దేశాలను టార్గెట్ చేసే ఉద్దేశంతో ఇరాన్ త్వరితగతిన అణ్వాయుధాలను రూపొందిస్తున్నదని, బాలిస్టిక్ క్షిపణులను తయారు చేస్తున్నదని ఇజ్రాయిల్ ఆరోపిస్తోంది. ఇలాంటి సందర్భంలో ఇరాన్‌పై దాడి చేయడం తప్ప మరో అవకాశం లేదని ఇజ్రాయిల్ స్పష్టం చేస్తున్నది. అణ్వాయు సమీకరణపై దృష్టి పెట్టిన ఇరాన్.. సంపూర్ణ దశకు చేరువైనట్లు ఇంటెలిజెన్స్ ద్వారా తెలిసినట్లు ఇజ్రాయిల్ చెప్పింది. నజాంట్ అణు కేంద్రంపై దాడి తర్వాత అక్కడ ఎటువంటి రేడియేషన్ లీక్ జరగలేదని అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ పేర్కొన్నది. రేడియేషన్ లెవల్స్ పెరగలేదని స్పష్టం చేసింది. దాడుల సమయంలో బుషేహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ను టార్గెట్ చేయలేదని కూడా అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ తెలిపింది.

## విమాన ప్రమాదం.. సహాయక చర్యలకు అండగా ఉంటాం



**ఇంటర్నెట్ డెస్క్:** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ దంపతులు సానుభూతి తెలిపారు. అక్కడ కొనసాగుతోన్న సహాయక చర్యలకు సాయం చేయడానికి తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ రిలయన్స్ నేడు ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రమాదం తననెంతో కలచివేసిందని అంబానీ దంపతులు ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేశారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో జరిగిన ప్రాణనష్టం చూసి మాతో పాటు రిలయన్స్ కుటుంబం మొత్తం ఆవేదనకు గురైంది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నా. ప్రస్తుతం అక్కడ కొనసాగుతోన్న సహాయక చర్యలకు రిలయన్స్ మద్దతు ఇస్తుంది. సాధ్యమైనంత వరకూ అన్నివిధాలా సాయం చేయడానికి సిద్ధంగా ఉంది. బాధితులకు జరిగిన నష్టాన్ని తట్టుకునే శక్తిని ఇవ్వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం" అని ముఖేశ్ దంపతులు తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం గురువారం కుప్పకూలి మంటల్లో దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బంది చనిపోయారు. వైద్య కళాశాల సముదాయంపై విమానం కూలడంతో మరో 24 మంది మృతి చెందారు. ఈ విషాదంపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ పనితీరు అద్భుతం'

-మొదటిపేజీ తరువాయి

మాజీ ఎంపీ మాదుగుల వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డిలతో పాటు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు పాల్గొన్నారు. వీరితో పాటు ఏడు నియోజకవర్గాల నుంచి న్యాయవాదులు భారీ స్థాయిలో తరలివచ్చారు. దీనిలోభాగంగా అంబటి రాంబాబు మాట్లాడు తూ.. ' కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాయకులు పై తప్పుడు కేసులో బనాయిస్తోంది. ఒక్కొక్కరి పైన 10 కేసులు తక్కువ పెట్టడం లేదు. పార్టీ నాయకుల్ని కార్యకర్తలని వేధించాలన్న లక్ష్యంతోనే అక్రమ కేసులతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రభుత్వం బనాయించే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా న్యాయపోరాటం చేస్తుంది. వైఎస్సార్‌సీపీ కార్య కర్తలకు, నాయకులకు లీగల్ సెల్ అండగా ఉండి మేమున్నా ము అనే భరోసా కల్పిస్తోంది. గుంటూరు జిల్లా లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తుంది వారికి అభినందనలు' అని పేర్కొన్నారు. రాష్ట్రంలో హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది.. రాష్ట్రంలోని ప్రజల హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆస్తులు ధ్వంసం చేశారు. ప్రభుత్వం పథకం ప్రకారమే అక్రమ కేసులు బనాయిస్తోంది. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల న్యాయపోరాటం అద్భుతం' అని కొనియాడారు.

గుంటూరు జిల్లాలో లీగల్ సెల్ మీటింగ్

ఇవి పథకం ప్రకారం చేసే దాడులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక పథకం ప్రకారం.. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు చేస్తోంది. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తోంది.



సోషల్ మీడియా వారి పైన కూడా ఒక్కొక్కరిపై 10కి తగ్గకుండా కేసులు పెట్టి రాష్ట్రమంతా తిప్పారు. ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరానికి పాల్పడుతోంది. ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ వైఎస్ జగన్ ఆదేశాలతో న్యాయపోరాటం చేస్తుంది. పార్టీ నాయకుల్ని, కార్యకర్తల్ని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ కాపాడుకుంటుంది. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారందరినీ పార్టీ కచ్చితంగా గుర్తుపెట్టుకుంటుంది' అని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు.

**అధికారంలోకి రాగానే అరాచకం మొదలుపెట్టారు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అరాచకం మొదలుపెట్టిందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయకులు సుదర్శన్‌రెడ్డి ధ్వజమెత్తారు. 'వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు చేశారు. చాలామంది కార్యకర్తలు ఊర్లు వదిలిపెట్టి వెళ్లిపోయారు. అప్పుడప్పుడు వాళ్లు తిరిగి ఫంక్షన్లకు వచ్చిన వాళ్లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారు. లీగల్ సెల్ .. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటుంది.. రక్షిస్తుంది. కూటమి నేతలు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయట్లేదు అని ప్రశ్నించినందుకు సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు నమోదు చేశారు. ఒక్కొక్కరిపై 15 నుంచి 20 కేసులు నమోదు చేసి రాష్ట్రమంతా తిప్పారు. కష్ట కాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుంది' అని ఆయన తెలిపారు.

# రైతుల అకౌంట్‌లో ఏడు వేలు

**విజయవాడ :** రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త తెలిపారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో అందిస్తామని, మొదటి విడతగా రూ.7 వేలు ఈ నెల 20న రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన ప్రకటించారు. అంతేకాకుండా, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ మేరకు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చేసింది.. అన్నదాత సుఖీభవ పథకంపై క్లారిటీ వచ్చేసింది. రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త చెప్పారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో ఇస్తామని.. పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటుగా రాష్ట్రం వాటా రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు ఈ నెల 20న అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. మంత్రి ఏలూరు జిల్లా పెదవేగి మండలం వంగూరులో ఏరువాక పౌర్ణమి కార్యక్ర మంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో రైతులకి వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరికరాలు ఇస్తున్నామన్నారు. దెందులూరు నియోజకవర్గం వంగూరులో స్థానిక శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారు,ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రైతుల సంక్షేమమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది రైతులకు అత్యంత ముఖ్యమైన పౌర్ణమి ఏరువాక పౌర్ణమి. రాబోవు ఖరీఫ్ లో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. సన్న బియ్యం రకాలను ఎక్కువగా పండించాలి. కౌలు రైతులకు బ్యాంకర్ల నుండి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నాం. వ్యవసాయంలో యాంత్రికరణ అవసరం , రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటుంది



అయినా కూడా రైతులకు 24 గంటల్లోనే ధాన్యం కొలుగోలు డబ్బులను వేస్తున్నాం. జూన్ 20న అన్నదాత సుఖీభవ తొలి పెడుతూ డబ్బులను రైతుల ఖాతాలో వేస్తాం' అంటూ ట్వీట్ చేశారు.మంత్రి అచ్చెన్నాయుడు పెదవేగిలో కోకో, పామాయిల్ పంటలను పరిశీలించారు. రైతులు, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. పామాయిల్ తరహాలోనే కోకో గింజల కొనుగోలుకు ఒక విధానం తీసుకుంటామన్నారు అచ్చెన్నాయు డు. పంట నాణ్యంగా ఉంటేనే మంచి ధర వస్తుందని.. కంపె నీలు చెప్పే మాటలు ఆచరణలో ఉండటం లేదని రైతులు మంత్రికి వివరించారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు రాయితీపై పరికరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ఏలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 50 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు.చివరి ఆకు వరకు పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. పొగాకు పంటకు బీమా పథకాన్ని మళ్లీ మొదలు పెట్టామన్నారు. అలాగే ప్రమాద బీమాను రూ.7 లక్షలకు పెంచామని, ప్రత్యేక నిధులతో వెంటనే పరిహారం అందేలా చూస్తామన్నారు. గ్రేడ్-ఏ రకం క్వింటాకు రూ.12 వేలు, గ్రేడ్-బీ రకం రూ.5,400 ధర నిర్ణయించామన్నారు. ఎంఅ, ఏఖఎ సంస్థలతో 20 వేల మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నామని.. మార్క్‌ఫెడ్ ద్వారా 75 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్రంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరకు కంపెనీలతో కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే.. జగన్ విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పొగాకు రైతుల మధ్య పొగ పెట్టాలని చూస్తున్నారని.. రైతులు నాణ్యమైన పంటలు పండించి మంచి ధర పొందాలన్నారు.

# రైల్వే జోన్, స్టేషన్‌కు మహర్దశ

**విశాఖపట్టణం :** విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.. స్టేషన్ పునర్నిర్మాణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం పరిష్కారం కావడంతో లైన్ క్లియర్ అయ్యింది. రైల్వే స్టేషన్‌లో పనులు చేపట్టేందుకు కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించగా.. అక్టోబరు నుంచి పనులు ప్రారంభించనున్నారు. 2027 మే నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని 2022లో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బాధ్యతను ఆర్‌ఎల్‌డీఏకు అప్పగించారు.. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం కూడా నిర్వహించారు. ఈమేరకు అభివృద్ధి ఎలా చేయాలనే దానిపై ఆర్‌ఎల్‌డీఏ వివరించింది. ఆ తర్వాత ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు అయ్యింది. ప్రధాని నరేంద్రమోదీ మోదు చేతుల మీదుగా నవంబరు 2న వర్చువల్‌గా శంకుస్థాపన జరిగింది.రైల్వేస్టేషన్ పనుల్ని 36 నెలల్లో పూర్తి చేయాలని భావించారు.. ఈ ఏడాది నవంబరుకు ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉంది. ఇంతలో కాంట్రాక్టర్‌కు, ఆర్‌ఎల్‌డీఏకు మధ్య కొన్ని సమస్యలు వచ్చాయి.. ఆ వెంటనే పంచాయితీ కోర్టుకు చేరడంతో పనులు ఆగిపోయాయి. ముంబై నుంచి వచ్చిన డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ ఈ కోర్టు కేసును పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు




అప్పగించారు. అదనపు పనులతో కొత్త డీపీఆర్ తయారు చేసి ఢిల్లీకి పంపించారు. అక్కడ ఆమోదం ఆమోదం రాగానే అక్టోబరులో పనులు మొదలు పెట్టి 18 నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు. ముందు రైల్వే స్టేషన్‌లోని ఎనిమిది ప్లాట్‌ఫారాలు పదికి పెంచాలని నిర్ణయించారు.తాజా ప్రతిపాదనల్లో వాటిని 14కి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా పెంచిన ప్లాట్‌ఫారాల కోసం జ్ఞానాపురం వైపు చెట్లను తొలగించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు 2027 మే నాటికి పూర్తయిపోతాయనే నమ్మకం ఉందన్నారు విశాఖపట్నం ఎంపీ భరత్. కొత్త కాంట్రాక్టర్ వచ్చారని.. డీపీఆర్‌కు ఆమోదం వచ్చిన వెంటనే పనులు మొదలవుతాయన్నారు. ఈ పనుల్ని వేగంగా పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కనస్ట్రక్షన్ (ఈపీసీ) పద్ధతిలో ఈ కాంట్రాక్టును ఇచ్చారన్నారు భరత్.

## తల్లికి వందనంపై వైసీపీ తప్పుడు ప్రచారం మానాలి. లేదంటే..: లోకేష్

-మొదటిపేజీ తరువాయి

'వైసీపీ ప్రచారం చేస్తున్నట్టుగా రూ. 2 వేలు నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలి. అలా చేయకుంటే వారిపై చట్ట ప్రకారం ముందుకెళ్తా. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు'. అని లోకేష్ వైసీపీ దుష్ప్రచార మూకల్ని హెచ్చరించారు. అటు, ఉపాధ్యాయుల బదిలీలు సోమవారం కల్లా పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. 'అందరి ఆమోదంతో అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చాం. 'ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్' దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువుతాం. ప్రజలందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి. తల్లికి వందనం అర్హులు ఎంత మంది ఉంటే అంత మందికీ లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకాన్ని వర్తింప చేస్తున్నాం. అర్హులు ఇంకా ఉన్నా ఇస్తాం'. అని లోకేష్ తెలిపారు.

గత ప్రభుత్వం కంటే రూ.3,405 కోట్లు అదనంగా తల్లికి వందనం నిధులు ఖర్చుచేస్తున్నామని చెప్పిన లోకేష్.. 'ఇప్పటి వరకూ 18.55 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. 9,600 పాఠశాలల్లో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు విధానం పెంచాం. గత ప్రభుత్వంలో కేవలం 1,200 పాఠశాలల్లో మాత్రమే ఈ విధానం అమలై%శీ%ది. సాంకేతిక సమస్యలతో నిధులు జమ కాకపోతే వాట్సాప్ కంప్లెయింట్ ద్వారా దానిని పరిష్కరిస్తాం. 2 శాతం మంది తల్లుల అకౌంట్స్ ఇనాక్టివ్‌లో ఉన్నాయి. వారిని మెసేజ్ ద్వారా అప్రమత్తం చేశాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పిల్లలకు స్కూల్ కిట్ అందచేత చేపట్టాం'. అని లోకేష్ వెల్లడించారు. ప్రభుత్వ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సన్నబియ్యంతో పెడుతున్నామని లోకేష్ ఈ సందర్భంగా తెలియచేశారు.

## ప్రజల్లోకి వెళ్లండి..

-మొదటిపేజీ తరువాయి

చేయాలి. ఇప్పటి వరకు 2 కోట్ల మంది యోగాంధ్రలో రిజిస్టర్ చేసుకున్నారు. ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు అతిపెద్ద కార్యక్రమం నిర్వహించబోతున్నాం"అని సీఎం తెలిపారు. ఈ నెల 16న సీఎం విశాఖకు వెళ్లనున్నారు. అక్కడ యోగాంధ్ర నిర్వహణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

## పేర్ని నాని పాపం పండింది.. ఇక వదిలేది లేదు

-మొదటిపేజీ తరువాయి

ధ్వజమెత్తారు. "నియోజకవర్గానికి పట్టిన అతిపెద్ద శనిగ్రహం పేర్ని నాని. సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది. తప్పు చేసినవారిని చట్టం వదిలిపెట్టదు. తప్పు చేసి బురద జల్లే ప్రయత్నం చేయటం సిగ్గుచేటు. 8000 బియ్యం బస్తాలు బొక్కి బుకాయించడం హేయం. ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూమి కొనుగోలు చేయించి కమీషన్లు దండుకున్నారు. మెడికల్ కాలేజీ భూ కొనుగోలులో రూ.8కోట్ల అక్రమాలు జరిగాయని కాగ్ నివేదిక ఇచ్చింది. ప్రజల పోరాటంతో బందరు పోర్టును సాధించుకున్నాం. గత ఐదేళ్లలో బందరు పోర్టుని ఎందుకు పూర్తి చేయలేదు. 2026 నాటికి పోర్టును కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుంది. బందరుని పర్యాటకం, క్రీడా కేంద్రంగా మార్చేలా చర్యలు తీసుకుంటుంది" అని కొల్లు రవీంద్ర అన్నారు.

## షర్మిళకు సొంత పార్టీలోనే సెగ?

-మొదటిపేజీ తరువాయి

అని నిలదీస్తున్నారు. జగన్ ను ఇప్పుడు తిట్టిపోసినంత మాత్రాన ప్రయోజనం ఏముంటుందని, బీజేపీతో కలసి నడుస్తున్న టీడీపీపై విమర్శలు చేయాల్సిన పరిస్థితుల్లో కేవలం జగన్ ను ఆ పార్టీ నేతలను టార్గెట్ చేయడం వైఎస్ షర్మిల అజెండా ఏంటో స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారువిడుదల చేసిన మార్గదర్శకాలివే అంతంత మాత్రంగా ఉన్న... ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైఎస్ షర్మిల వ్యవహారశైలితో మరింత దిగజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎందరో పీసీసీ చీఫ్ లు ఉన్నప్పటికీ ఇలా వ్యవహరించలేదని, వైఎస్ బిడ్డగా జనంలోకి వచ్చిన షర్మిల రాజకీయం చేయడం మానేసి కుటుంబ సభ్యులపై కసి తీర్చుకోవడానికి పదవిని అడ్డంపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు హస్తం పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కూడా ఏమీ లేని చోట ఏం చర్యలు తీసుకుంటామన్న ధోరణిలో ఉన్నారు. ఇటీవల షర్మిలపై సుంకర పద్మశ్రీ సమరాన్ని చేపట్టారు. షర్మిలకు కుటుంబ తగాదాలే తప్ప పార్టీ పట్టలేదని జిల్లాలు తిరిగి ఆరోపిస్తున్నారు.. ఏఐసీసీ మెంబర్ గా ఉన్న సుంకర పద్మశ్రీ జిల్లాల్లో పర్యటిస్తూ వైఎస్ షర్మిల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల నుంచి సంతకాలను కూడా సేకరిస్తున్నారు. కూటమి అందించిన స్క్రిప్టు ను చదువుతూ షర్మిల విమర్శలు చేస్తున్నారని, అధికార పార్టీని ప్రశ్నిచకుండా ప్రతి పక్ష పార్టీని ప్రశ్నించడమేంటని సుంకర పద్మశ్రీ నిలదీస్తున్నారు. అయితే వైఎస్ షర్మిల మాత్రం వీటిని కూడా లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తాను అనుకున్నట్లుగానే పార్టీని నడపాలన్న ఉద్దేశ్యం ఆమెలో కనిపిస్తున్నట్లుంది. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా పెద్దగా ఏపీ రాజకీయాలపై దృష్టి పెట్టకపోవడం, ఏపీకి ఎవరినీ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జిని నియమించకపోవడం బట్టి చూస్తుంటే షర్మిల విషయంలో చర్యలు ఉండకపోవచ్చంటున్నారు. కానీ అదే జరిగితే పార్టీకి మరింతనష్టం చేకూరుతుందన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

## ఏపీలో పిడుగులతో కూడిన వర్షాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వర్ష సూచన వెలువరించింది. ఉపరితల ఆవర్తనం మరియు ద్రోణి ప్రభావం కారణంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపింది. దీని ఫలితంగా, శనివారం (రేపు) రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కొన్నిచోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు కూడా నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఏపీఎస్‌డీఎంఏ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ... ద్రోణి ప్రభావం వలన రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల సమయంలో ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద నిలబడరాదని ఆయన సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వం కూడా అన్ని రకాల సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని ప్రఖర్ జైన్ భరోసా ఇచ్చారు.

## 'సుప్రీం తీర్పు'.. చంద్రబాబుకు చెంపపెట్టు

**తాడేపల్లి:** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు సీఎం చంద్రబాబుకు చెంపపెట్టు అని వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కొమ్మినేని శ్రీనివాసరావుకు భారీ ఊరట లభించింది. ఆయన్ని తక్షణమే విడుదల చేయాలంటూ శుక్రవారం సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అత్యున్నత న్యాయ స్థానం తీర్పుపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. సుప్రీం తీర్పు చంద్రబాబుకు పెద్ద చెంపపెట్టు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు గట్టిగా బుద్ధిచెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు.

## సంపాదకీయం

# అంతులేని విషాదం వెనుక

అహ్మదాబాద్ నుంచి లండన్ గాత్విక్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం గురువారం మధ్యాహ్నం కుప్పకూలింది.ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు. అయితే, విమానం టేకాఫ్ సమయంలో వింగ్ ఫ్లాప్‌లు సమస్యగా ఉండొచ్చని విమానయాన నిపుణులు చెప్పారు. విమానం దిగుతున్నట్లు, అది నేలను తాకినప్పుడు పెద్ద పేలుడు సంభవించినట్లు చూపిస్తుంది.విమానయాన నిపుణుడు జెఫ్రీ థామస్ మాట్లాడుతూ "నేను వీడియోను చూసినప్పుడు, చక్రాలు ఇంకా బయట ఉన్నాయి, కానీ ఫ్లాప్‌లు లోపలికి వెళ్లాయి" అని అన్నారు."ఇది వింతగా ఉంది. ఎందుకంటే విమానం పైకి లేవడానికి సాయం కోసం ఫ్లాప్‌లను సాధారణంగా టేకాఫ్ తర్వాత కొంత సమయం పాటు బయట ఉంచుతారు" అని జెఫ్రీ అన్నారు.చక్రాలు సాధారణంగా 10?15 సెకన్ల తర్వాత లోపలికి వెళ్తాయి. తర్వాత 10?15 నిమిషాలలో ఫ్లాప్‌లను నెమ్మదిగా లోపలికి లాగుతారు" అని ఆయన అన్నారు.మరో నిపుణుడు టెర్రీ టోజర్ మాట్లాడుతూ "వీడియోను చూసి చెప్పడం కష్టం, కానీ ఫ్లాప్‌లు విచ్చుకుని ఉన్నట్లు కనిపించడం లేదు. విమానం సరిగ్గా టేకాఫ్ కాలేకపోవడానికి అదే కారణం కావచ్చు" అని అన్నారు."ఫ్లాప్‌లను సరిగ్గా సెట్ చేయకపోతే, అది మానవ తప్పిదం కావచ్చు. కానీ, వీడియో దానిని నిరూపించేంత స్పష్టంగా లేదు" అని మాజీ పైలట్, బకింగ్‌హామ్‌షైర్ న్యూ యూనివర్సిటీలో సీనియర్ లెక్చరర్ అయిన మార్కో అన్నారు.లండన్‌కు టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం రెండు ఇంజిన్లు పనిచేయకపోవడంతో మేడే కాల్ చేశారు. వెంటనే అది నియంత్రణ కోల్పోయిన మెడికల్ కాలేజీ హాస్టల్ బిల్డింగ్ మీద కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందిలో ఒక్క ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డాడు. మెడికల్ కాలేజీలో లంచ్ టైం కావడంతో చాలా మంది మెడికోలు తినడానికి వచ్చారు. అదే సమయంలో విమానం కూలడంతో మంటలు చెలరేగి దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. ఈ ప్రమాదంలో మెడికల్ కాలేజీ హాస్టల్లోని 24 మంది మెడికోలు సైతం ప్రాణాలు కోల్పోయారు. మృతుల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ సంఘటనపై ఎయిర్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసింది మరియు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చింది. అహ్మదాబాద్‌లోని సివిల్ హాస్పిటల్ పక్కన ఉన్న బిజె మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలిపోయింది. భోజన సమయంలో ఈ సంఘటన జరిగింది, ఆ సమయంలో హాస్టల్‌లోని మెస్ ఏరియా వైద్య విద్యార్థులతో నిండి ఉంది. శిథిలాల ఫోటోలు మరియు వీడియోలు మరియు హాస్టల్‌పై ప్రమాదం యొక్క ప్రభావం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి, ఇది దేశవ్యాప్తంగా షాక్ మరియు దుఃఖాన్ని రేకెత్తిస్తోంది.మరోవైపు విమానయాన శాఖ తన దర్యాప్తును వేగంగా ప్రారంభించింది. విమాన ప్రమాదంపై దర్యాప్తుకు రంగంలోకి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దిగింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రొటోకాల్స్ ప్రకారం ప్రమాద ఘటనపై దర్యాప్తు ప్రారంభించింది. మరోవైపు వివిధ విభాగాల్లోని నిపుణులతో హై-లెవెల్ కమిటీ ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ అధ్యయనం చేయనుంది.అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దర్యాప్తులో సహాయం చేయడానికి యూకే నుంచి అధికారులు భారత్ వస్తున్నారు.ఇండియాలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకు సాయం చేయడానికి సిద్ధమని తాము అధికారికంగా చెప్పినట్లు యూకే ఎయిర్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ తెలిపింది.విమానంలో బ్రిటిష్ పౌరులు ఉన్నందున, యూకే బృందానికి దర్యాప్తులో నిపుణుల హోదా ఇవ్వనున్నారు."మేం నిపుణుల బృందాన్ని ఇండియాకు పంపుతున్నాం. ఈ విషాద సమయంలో ఈ ఘటనతో ప్రభావితమైన ప్రతి ఒక్కరి గురించి మేం బాధపడుతున్నాం" అని ఏఏఐబీ తెలిపిందిఅమెరికా దర్యాప్తు అధికారులు కూడా భారత్ రానున్నారు.యూఎస్ బృందానికి నాయకత్వం వహించనున్నట్లు, క్రాష్ దర్యాప్తుకు సహాయం చేయనున్నట్లు నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్‌టీఎస్‌బీ) ఎక్స్‌లో తెలిపింది.ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసీఏవో) అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా భారత ప్రభుత్వం అవసరమైన సమాచారాన్ని అందిస్తుందని పేర్కొంది.కూలిపోయిన విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్. ఇది అమెరికాలో తయారైంది. మరో వైపు ఈ ప్రమాదం 37 సంవత్సరాల క్రితం జరిగిన విమాన ప్రమాద జ్ఞాపకాలను తిరిగి తెచ్చింది. ఆ ప్రమాదంలో మొత్తం 137 మంది మరణించారు. ఈ ప్రమాదంలో బోయింగ్ 737-200 విమానం వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం వల్ల కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానం నోబుల్ నగర్‌లోని ఒక పొలంలో కూలిపోయింది. ఈ ప్రమాదం భారత చరిత్రలో అత్యంత దారుణమైన విమాన ప్రమాదంగా భావిస్తారు.అది 1988 సంవత్సరం. నవంబర్ 19న, బోయింగ్ 737-200 విమానం అహ్మదాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తోంది. ఈ సమయంలో, వాతావరణం సరిగా లేకపోవడటం వల్ల, విమానం ల్యాండింగ్‌లో ఇబ్బందిని ఎదుర్కొంది. ఈ సమయంలో, ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తుండగా, విమానం విమానాశ్రయానికి సమీపంలోని నోబుల్ నగర్ సమీపంలోని వరి పొలంలో పడిపోయింది. ఇక్కడ విమానం నేలను ఢీకొట్టి కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానంలో ఉన్న 135 మందిలో 133 మంది మరణించారు. 2 మంది ప్రాణాలతో బయటపడ్డారు. అహ్మదాబాద్ విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో చాలా మంది మరణించారు. ఈ ప్రమాదం 1988లో జరిగిన ప్రమాదాన్ని గుర్తు చేసింది. ఆ సంవత్సరం విమానం కూలిపోయినప్పుడు, విమానంలో 135 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో 133 మంది మరణించగా, అద్భుతంగా ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డారు

# ప్రతి కదలికకు కీళ్లే కీలకం



మన ప్రతి కదలికకూ కీలే.. కీలకం! జాయింట్లు మృదువుగా, సజావుగా, సున్నితంగా కదులు తుంటేనే... మన జీవితం హాయిగా, సుఖంగా సాగుతుంటుంది. అది వేళ్ల, మణికట్టు, భుజం, చివరికి పాదాల, వేళ్ల ఏ జాయింట్లు అయినా కావచ్చు.. మోకాలి కీళ్లు కావచ్చు. ఏ కదలికకైనా ఈ కీళ్లే కీలకం. మరి మన శరీరంలో ఈ కీళ్లు ఉగ్రరూపం దాలిస్తే కాలు, చేయి మెదపాలంటే కష్టం. మారు తున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంటాయి. అందులో ఆర్థరైటిస్ కూడా ఒకటి. ఇది గ్రీకు పదాలైన "ఆర్త్రో" నుండి ఉద్భవించింది, అంటే "ఉమ్మడి", మరియు "ఇటిస్", అంటే "మంట". మానవ ఆర్థరైటిస్ యొక్క మొట్ట మొదటి జాడలు క్రీ.పూ 4500 నాటివి. ప్రారంభ నివేది కలలో, ఆర్థరైటిస్‌ను చరిత్ర పూర్వ ప్రజల అత్యంత సాధారణ వ్యాధిగా సూచిస్తారు. కీళ్ల అరుగుదలనే ఆర్థరైటిస్ అంటాం. కీళ్ల నొప్పులు అధికంగా తుంటి, మోకాలులో వస్తుంటాయి. చేతి, మోచేతిలోనూ కీళ్ల నొప్పులు రావచ్చు. శరీరంలో మోకాలే పెద్ద కీలు. శరీర బరువును సగానికిపైగా మోకాలే మోస్తుంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ కీళ్లలో ఉండే కీలకమైన మృదులాస్థి అనే పదార్థం కరిగిపోతుంది. అది నిరంతరం కరుగుతూ మళ్లీ ఏర్పడు తుండటం దాని ప్రత్యేకత. అయితే 40-45 ఏళ్ల మధ్య మృదులాస్థి పున రుత్పత్తి తగ్గడం మొదల వుతుంది. దీంతో కీళ్లవాపు, నొప్పి, నడవలేక పోవడం వంటివి వస్తాయి. ఈ విధంగా జరగడాన్నే కీళ్ల నొప్పి లేదా ఆర్థరైటిస్ అంటారు. కీళ్లనొప్పికి జన్యు పరమైన కారణాలూ ఉంటాయి. ప్రధానంగా వయసు, జన్యు పరమైన కారణాలతోనే ఆర్థరైటిస్ వస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎంకైలోడింగ్ ఆర్థరైటిస్ అనే 2 రకాలున్నాయి. సాధారణ ఆర్థరైటిస్‌కు ఈ రెండూ భిన్నం. ఈ రెండింటిలో ఉపశాఖలుగా మరో 15 ఆర్థరైటిస్‌లు ఉన్నాయి. ఒకసారి తగులుకుంటే వదిలి పెట్టవు. పూర్తిగా నిర్మూలించలేం. స్టెరాయిడ్స్ తదితర మందులు వాడటం వల్ల వీటిని నియంత్రించ వచ్చు. ఇక సోరియాసిస్ కూడా ఆర్థరైటిస్‌కు దారితీస్తుంది. రీటస్ డిసీజ్ అంటే కంటి చూపు మంద గించడం ద్వారా కీళ్ల నొప్పులు వచ్చే అవకాశ ముంది. ఇలాంటి జబ్బులు వస్తే 20-30 ఏళ్లకే ఆపరేషన్లు చేయాల్సి ఉంటుంది. గతంలో 50-60 ఏళ్లలో కనిపించే ఆర్థరైటిస్‌ను ఇప్పుడు 35-40 ఏళ్లలోనే చూస్తున్నాం. దీన్ని ముందుగా గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోక పోతే ముమ్మందు నడవలేని, కదల్లేని పరిస్థితులు రావొచ్చని వైద్యులు హెచ్చరి స్తున్నారు. కింద కూర్చోవడం వల్ల, సాధారణ మరుగుదొడ్లు వాడినా మోకాలి నొప్పులు వస్తాయి. ఈ కీళ్లకు వచ్చే అతి పెద్ద సమస్య ఆర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతా వాచి పోయి కదపాలంటేనే తీవ్రమైన నొప్పి, బాధతో జాయింటులో అరిగి పోవడం వల్ల రావచ్చు. దాన్ని "ఆస్టియో ఆర్థ్రైటిస్" అంటారు. ఇప్పుడు ఎక్కువ మంది అనుభవిస్తున్న మోకాళ్ల నొప్పుల బాధ ఇదే. ఇక ఒంట్లో ఏద్కెనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్లనొప్పి రావచ్చు. దీన్ని "ఇన్ఫెక్టివ్ ఆర్థ్రైటిస్' అంటారు. సొరియాసిస్ వంటి చర్మ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపు, నొప్పి పలకరించవచ్చు. దాన్ని "సొరియాటిక్ ఆర్థ్రైటిస్" అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, నీళ్ల విరేచనాల వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కూడా కీళ్ల వాపు రావచ్చు. దాన్ని "రియాక్టివ్ ఆర్థ్రైటిస్" అంటారు. చికున్‌గన్యా వంటి వైరల్ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపులు రావచ్చు, వీటిని "వైరల్ రియాక్టివ్ ఆర్థ్రైటిస్" అంటారు. ఇలా కీళ్ల వాపుల్లో ఎన్నో రకాలు న్నాయి. అయితే ఇవన్నీ కూడా ఏదో ఒక ప్రత్యేకమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ల నొప్పులు! వీటికి భిన్నంగా... స్పష్టమైన కారణమేదీ తెలియ కుండానే ఆరంభమయ్యే అతి పెద్ద సమస్య... రుమటాయిడ్ ఆర్థ్రైటిస్! కీళ్లవాతం!! వేళ్లు, మణికట్టు వంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టి పీడించే ఈ కీళ్లవాతం.. దీర్ఘకాలం ఉండిపోయే సమస్య! దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ల వంటి ఇతరత్రా అవయవాలూ ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ- దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకు వచ్చే విధానాలు అందుబాటులో ఉన్నాయి. మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణ వ్యవస్థ ఉంది. అదే 'రోగ నిరోధక వ్యవస్థ'. మనం వ్యాధుల బారినపడకుండా.. ఎటువంటి సూక్ష్మక్రిము లూ మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారా కాస్తుందీ వ్యవస్థ. రేయిం బవళ్లు ఈ బాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వర్తిస్తుంటుంది. కానీ.. ఒక్కోసారి ఇది ఏకంగా మన శరీర భాగాల మీదే దాడి చేసేస్తుంది. ఫలితమే రకరకాల 'ఆటో ఇమ్యూన్' సమస్యలు. కీళ్లవాతం.. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ కూడా ఇలా తలెత్తే సమస్యే! ఇది మన కీళ్లలో ఎముకల మధ్య ఉండే మృదువ్కెన 'సైనోవియం' పొరను చూసి, దానిపై దాడి చేసి దెబ్బతీయటం ఆరంభిస్తుంది. దీంతో కీళ్లు ఎర్రగా వాచిపోవటం, నొప్పుల వంటి బాధలన్నీ ఆరంభ మవుతాయి. సాధారణంగా ఇతరత్రా కీళ్ల నొప్పుల్కెతే శరీరంలోని ఏదో ఒకవ్కెపు కీలుకు మాత్రమే వస్తాయి. కానీ రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌లో- ఒకేసారి రెండు వ్కెపులా వాపు కనిపిస్తుంది. అంటే ఉదాహరణకు కుడి చేతి వేలి కీళ్లు వాస్తే, ఎడమ చేతి వేలి కీళ్లు కూడా వాస్తుంటాయి. కుడి మణికట్టు కీలు వాస్తే, ఎడమ మణికట్టు కీలూ వాస్తుంది. అలాగే ఈ వాపు ఏకకాలంలో శరీరంలోని చాలా కీళ్లకూ రావచ్చు. కీళ్లవాతం ఏ వయసు వారికైనా రావచ్చుగానీ సాధారణంగా పెద్దవారి లోనే.. అదీ 30-60 ఏళ్ల మధ్య వయసు వారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ముఖ్యంగా- ఇది మహిళల్లో ఎక్కువ. కీళ్లవాతం సాధారణంగా శరీరంలోని చిన్న కీళ్లతో మొదలవు తుంది. అంటే చేతివేళ్లు, మణికట్టు, కాలివేళ్ల వంటి వాటితో ఆరంభమై క్రమేపీ మోకాలు, తుంటి వంటి పెద్ద జాయింట్లకూ రావచ్చు. వాపు, నొప్పి వంటివన్నీ చిన్న జాయింట్లతో ఆరంభం కావటం దీని ప్రత్యేక లక్షణం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ బాధితుల్లో చాలా కొద్దిమందికి మాత్రమే కీళ్ల మార్పిడి అవసరం అవుతుంది. కీళ్లవాతం కొంతకాలం పెరుగుతూ తగ్గుతూ ఉండటం దీని మరో ప్రత్యేకత. కీళ్లవాతం వచ్చిన తొలిదశలో కీళ్ల మీది పైపొర మాత్రమే దెబ్బతింటుంది. వ్యాధి ముదురుతున్న కొద్దీ క్రమేపీ అది కీళ్లను, లోపలి ఎముకలను కొరికేస్తుంది. ఇంకా తీవ్రమైతే కీళ్ల మధ్య ఖాళీ తగ్గిపోతుంది. దీంతో ఎముకల రాపిడి కారణంగా నొప్పి వస్తుంది. కొన్నాళ్లకు కీళ్లు మొత్తం దెబ్బతింటాయి. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌ను నియంత్రించు కోకపోతే - గుండె జబ్బులు, పక్షవాతం వంటివి పదేళ్ల ముందుగానే వచ్చే ప్రమా దం ఉంది. కళ్లు పొడిబారటం, లాలాజలం తగ్గిపోవటంతో పాటు గుండె చుట్టూ, వూపిరితిత్తుల చుట్టూ నీరు చేరటం వంటి ఇబ్బందులూ ఎదురవ్వచ్చు. వ్యాధిని సత్వరమే గుర్తించి చికిత్స ఆరంభిస్తే ఈ కీళ్ల మార్పిడి అవసరం అంతగా రాదు. చిన్న కీళ్లకు ఈ మార్పిడి అవకాశమూ ఉండదు. అందుకే మందులతో చికిత్సకే ప్రాధాన్యం ఇస్తారు. కీళ్లవాతం బాధితుల్లో చాలామంది పూర్తి విశ్రాంతిగా పడుకుంటూ వ్యాయామం మానేస్తుంటారు. ఇది సరికాదు. వ్యాయామం చేయకపోతే కీళ్లు గట్టిగా బిగుసుకు పోతాయి. కొన్నిసార్లు ఆపరేషన్ చేసినా ఫలితం ఉండక పోవచ్చు. మందులతో నొప్పి తగ్గాక వ్యాయామం మొదలెట్టాలి. నొప్పి తగ్గుతున్న కొద్దీ వ్యాయామం చేసే సమయాన్ని కూడా పెంచుకోవాలి. ఏరోబిక్, యోగా, నడక వంటి వ్యాయామాలు ఏవ్కెనా చేయొచ్చు. పొగ తాగకూడదు. బరువు పెరగ కుండా, శరీరానికి తగ్గట్లుగా ఉండాలి. ఆర్థరైటిస్‌ను ముందుగా గుర్తించకపోతే పనిచేసే సామర్థ్యం తగ్గిపోతుంది. దీనివల్ల శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. ఫలితంగా గుండెకు చేటు తెస్తుంది. అలాగే మెటబాలిజం తగ్గుతుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. మన జనాభాలో సుమారు ఒక శాతం మంది దీంతో బాధపడు తున్నారు. కీళ్ల 20 శాతం అరుగుదల ఉంటే, దాన్ని పెరగకుండా చూసుకోవాలి. మృదులాస్థి పెరగడానికి మందులు ఇస్తారు. అవి వాడాలి. సైక్లింగ్, ఈత వంటివి చేయాలి. దీని వల్ల కీళ్లపై ప్రభావం చూపదు. నిర్ణీత మోతాదులో డాక్టర్ల సూచన మేరకు నడవవచ్చు. ఏదైనా సమతుల్య మైన శారీరక శ్రమ, వ్యాయామం అవసరం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ దీర్ఘకాలిక సమస్య. కాబట్టి చికిత్స కూడా దీర్ఘకాలం, జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది.

# అక్షరయానంలో ఒక ఉద్యమ ప్రతీక



తెలుగు సాహిత్యంలో సామాజిక స్పృహకు, ప్రజల ఆశయాలకు ప్రతినిధిగా నిలిచిన రచయితలలో నాగభైరవ కోటేశ్వరరావు (ఆగష్టు 15, 1931 - జూన్ 14, 2008) ఒక ముఖ్యమైన స్థానం ఆక్రమించారు. కవిగా, నాటక కారుడిగా, విమర్శకుడిగా, పరిశోధకునిగా, అనువాదకునిగా, సంపాదకుడిగా ఆయన చేసిన విస్తృతమైన కృషి తెలుగు సాహిత్యాన్ని మానవీయత, విమర్శనాత్మకత, చైతన్యంతో నిండి ఉంచింది. రెండు తరాల రచయితలకు ఆయన మార్గదర్శిగా నిలిచారు. 1931 ఆగస్టు 15న ప్రకాశం జిల్లా, రావినూతల గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నాగభైరవ, చిన్ననాటి నుంచే సాహిత్య పఠనంపై మక్కువతో పెరిగారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో, అనంతరం ఆంధ్రా విశ్వవిద్యాలయంలో విద్యార్హతలు పొందారు. ఆచార్య గంటి జోగి సోమయాజి, ఖండవల్లి లక్ష్మీరంజనం వంటి మహోన్నతుల వద్ద విద్యనభ్యసించి, భిన్న సాహిత్య భావాల మధ్య బలమైన స్థితిగతిని ఏర్పరచు కున్నారు. 1953లో తెలుగు అధ్యాపకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, విద్యార్థుల్లో పరిశీలనా శక్తిని, విమర్శాత్మక దృష్టిని పెంపొందించారు.సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఆయన సాగించిన సాహిత్య సేవ విస్తృతమైనది. కవిత్వం ద్వారా వ్యక్తిగత భావాలకంటే సమాజం పట్ల బాధ్యతను, చుట్టుపక్కల జరుగుతున్న అన్యాయాల పట్ల స్పందనను ప్రతిబింబించారు. "నాగభైరవ ఖండికలు", "నాగభైరవ గేయాలు" వంటి కవితా సంపుటులు ఆయన లోతైన భావనా వైశాల్యానికి నిదర్శనం. కవిత్వంలో మానవీయత, చారిత్రక అవగాహన, సామాజిక ప్రశ్నలు ఆయనకు కేంద్ర బిందువులు. విమర్శకుడిగా నాగభైరవ కోటేశ్వరరావు, సాహిత్యాన్ని సామాజిక నిర్మాణ ప్రక్రియగా చూశారు. ఆయన విమర్శ రచనలు భావనా లోతుతో పాటు శాస్త్రీయ నిర్మాణాన్ని కలిగి ఉంటాయి. "విమర్శలో నాగభైరవ", "విమర్శ వ్యాసాలు" వంటి గ్రంథాలలో ఆయన శైలీ, దృష్టికోణాలు ప్రతిఫలిస్తాయి. కేవలం సాహిత్య నిర్వచనం కాకుండా, సమకాలీన సమస్యలతో రచనల అనుబంధాన్ని విశ్లేషించడం ఆయన ప్రత్యేకత. అంతేకాకుండా, తెలుగు సాహిత్య పరిశోధనలో కూడా ఆయన చేసిన కృషి ఎంతో విలువైనది. ప్రాచీన సాహిత్యపు మూలాలను వెలికితీసి, ఆధునిక కవుల రచనల ఆధారిత విశ్లేషణలు చేసి, పాఠకులకు చరిత్ర, ప్రక్రియల మధ్య సంబంధాన్ని వివరించారు. "తెలుగు సాహిత్య వికాసం", "ప్రాచీన తెలుగు సాహిత్యం - ఒక పరిశీలన" వంటి గ్రంథాలు పరిశోధనా శాస్త్రంలో ఆయన స్థాయిని వెల్లడిస్తాయి. అనువాదం అనే క్షేత్రంలో కూడా నాగభైరవ విశేష కృషి చేశారు. ముఖ్యంగా ఆంగ్ల సాహిత్యంలోని విలువైన రచనలను తెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన అనువాదాలు అచ్చమైన తెలుగులో, మూల భావనలతో సింధించబడి ఉంటాయి. నాటక రచయితగా ఆయన 'గొడుగు', 'నిశ్శబ్ద ఉద్యమం' వంటి నాటకాలు వ్రాశారు. ఇవి వ్యవస్థాపిత వ్యవసాయ విధానాలపై విమర్శను, దళితుల స్థితిగతులను సామర్థ్యంగా ప్రతినిధీకరించాయి. అలాగే, కథా రచయితగా 'మూసిన కళ్ల వెలుగు' వంటి రచనల ద్వారా పేదల జీవితాల్లోని కఠినతలు, శ్రమజీవుల ఆవేదనల్ని అక్షరాల రూపంలో ఆవిష్కరించారు. నాగభైరవ రచనా శైలిలో స్పష్టత, సామాజిక బాధ్యత, ఉద్యమ ధ్వని మిళితమై ఉంటాయి. ఆయన భాష ప్రజల భాష. పదబలంతో కాక, భావబలంతో ఆకట్టుకునే శైలి. ఆయన రచనల్లో శోభనా ప్రకృతి వర్ణనలు కాక, శ్రమజీవుల చెమట వాసన ఉంటుంది. జీవితాన్ని మానవత్వపు గళంగా చూడాలన్న తపన ఆయన ప్రతి వాక్యంలో ప్రతిబింబిస్తుంది. అందుకే ఆయనను కేవలం సాహితీవేత్తగా కాక, ఉద్యమకారుడిగా గుర్తించాలి. దళిత హక్కుల ఉద్యమం, విద్యార్థి ఉద్యమాలు, వామపక్ష భావజాలం - ఇవన్నీ ఆయన సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. రచనను మార్పు సాధనంగా వినియోగించిన కవి, పరిశోధకుడు, విమర్శకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రత్యేక సత్కారం, అభ్యుదయ రచయితల సంఘం ప్రజాసాహిత్య పురస్కారం వంటి గౌరవాలు ఆయనకు లభించాయి. అయితే నిజమైన గుర్తింపు, పాఠకుల అభిమానం, ఉద్యమ వేదికల గౌరవం ఆయనకు లభించిన గొప్ప పురస్కారాలు. 1988లో నాగభైరవ కోటేశ్వరరావు అకాలంగా మృతిచెందారు. కానీ ఆయన రచనలు నేటికీ అందరి గుండెల్లో మారు మ్రోగుతు న్నాయి. యువతలో సామాజిక స్పృహను రేకెత్తించేందుకు ఆయన సాహిత్యం మార్గదర్శకంగా నిలుస్తోంది. నాగభైరవ కోటేశ్వరరావు సాహిత్య వారసత్వం - ఒక ఉద్యమ శిలా, ప్రజావాణి, అక్షర సత్యం. ఇందువల్లనే ఆయన్ని "ఉద్యమ ధర్మానికి అక్షర రూపం ఇచ్చిన రచయిత"గా అభివర్ణించవచ్చు.

# ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరం ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య

**బద్వేల్ జూన్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలో జూలై 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు సిపిఐ జిల్లా మహాసభలు, ఆగస్టు 20 నుండి 24 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం స్థానిక బద్వేలు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఐదు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ ఈశ్వరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న అసమానతలు, దోపిడీ, అణచివేత మనిషిగా మన మనస్సును కలిచేస్తున్నాయి. మానవ సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం అనే విలువలు రోజురోజుకీ గాలి కొదిలిపోతున్నాయి. దళితులు, మైనారిటీలు, ఆదివాసీలు వంటి అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులు మహిళలపై అమానవీయమైన దౌర్జన్యాలు ఇవన్నీ ఒక ఆత్మశోచనాత్మక సమాజాన్ని సూచిస్తున్నాయి. ఈ విషవాయువుల నడుమ, సంస్కృతిక రంగంలో కార్పొరేట్ శక్తులు చొరబడటం తీవ్రంగా ఆందోళన కలిగిస్తోంది. మహిళలను వస్తువులుగా చిత్రీకరించే అంగాంధ వినోదం పేరుతో, యువతను పెడదారి పట్టించే మార్గాలు బలంగా పాతుకుపోతున్నాయి. ఈ మాయల ప్రపంచంలో యువత సత్యాన్ని, తాత్వికతను విస్మరించేస్తున్నారు. మౌలిక సమస్యలైన ఆకలి, పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యతను పట్టించుకోకుండా పాలక వర్గాలు మత రాజకీయాలు, వైశ్యమ్య విధానాలనే అస్త్రాలుగా చేసుకుని ప్రజలను మోసగిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా కళారూపాల పాత్ర మరింత కీలకమవుతుంది . ప్రజలను చైతన్యపరచే శక్తి కళలో ఉంది. సంగీతం, నాటకం, నృత్యం, పద్యరూపంలో అభిప్రాయాలను వ్యక్తీకరించడం ద్వారా సామాజిక న్యాయాన్ని, మార్పును నడిపించగలం. ప్రజానాట్యమండలి వంటి సంస్థలు ప్రజల అభ్యుదయానికి ఒక దీపస్తంభంగా నిలబడాలి. ఒక పాట, ఒక నాటకం సమాజాన్ని ఉలిక్కిపడేలా చేయగలదు. అది ప్రజా సమస్యలను కొత్త కళ్ళతో చూసేలా చేస్తుంది. అది మనిషిని ప్రశ్నించేటట్లుగా చేస్తుంది. కాబట్టి, ఈ శిక్షణ శిబిరం లక్ష్యం ఒక్క నృత్యం, ఒక్క పాట నేర్పడమే కాదు. ఇది ఒక సాంస్కృతిక ఉద్యమానికి బీజం వేయడమే. యువత కళను ఆయుధంగా మలుచుకొని, ప్రజల కష్టాలను ఆవిష్కరించే కళాకారులుగా ఎదగాలి. అప్పుడు మాత్రమే మన సమాజం ఒక నూతన దిశగా ప్రయాణిస్తుంది అన్నారు. ఎర్రని జెండా పాటకు కోలాటం నృత్య రూపకం , డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు రామకృష్ణ, పి చంద్రశేఖర్, వి వీరశేఖర్, పల్లవోలు రమణ, వర్మ, అనంతలక్ష్మి, పడిగే వెంకటరమణ, బాల ఓబయ్య, ఇమ్మానియేల్, పీవీ రమణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుంది

ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.

**పోడూరు /పెనుమంట్ర, జూన్ 13,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** గత ఐదేళ్ల వైసిపి పాలనలో, అరాచకం, విధ్వంసాల పాలన సాగిందని ప్రజలు జగన్ రెడ్డిని ఇంటికి పంపించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుమంట్ర మండలం మార్టేరు గ్రామంలో శుక్రవారం పల్లె పల్లెకు మన పితాని సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరు ఇచ్చిన అధికారంతో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కోటమి పాలన సుపరిపాలన అందిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ముందుకు సాగుతుందని కితాబ్ ఇచ్చారు. ప్రజలకు జన రంజిక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో ఏదైతే హామీ ఇచ్చాను సూపర్ సిక్స్ పథకాలను ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు జులై నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృతనిత్యంతో ఉన్నారని అన్నారు భూ హక్కు చట్టాన్ని రద్దు చేసిన కూటమి ప్రభుత్వం. వృద్ధులకు దివ్యాంగులకు మంచాన్ని పట్టిన రోగులకు పింఛన్లు పెంచి ఇచ్చామని అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం ఇస్తున్నామని తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు బ్యాంకులో జమవుతున్నాయని వెల్లడించారు. ఇంటి పడిన పోలవరం ప్రాజెక్టు పనులు పరుగులు తీస్తున్నాయని, అమరావతి రాజధాని పనులు వేగవంతంగా సాగుతున్నాయని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సూపర్ ఫైన్ బియ్యాన్ని ప్రభుత్వం అని అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని అమరావతి రాజధాని నిర్మాణాన్ని జీర్ణించుకోలేని జగన్ రెడ్డి బ్యాచ్ వేశ్యల రాజధానిగా సాక్షి మీడియాలో చర్చ వేదిక జరగడాన్ని తీవ్రంగా ఖండించారు. బే షరతుగా జగన్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సాక్షి మీడియా ప్రచారాలను నిలుపుదల చేయాలని కోరారు. మార్కెట్ గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీ విషయంలో అవినీతి జరిగిందని విచారణకు ఆదేశించామని చెప్పారు కోనా కృష్ణవేణి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల తీసుకుని వైసీపీ నాయకుడు ఇల్లు నిర్మించలేదని పితాని సత్యనారాయణకు ఫిర్యాదు చేసింది. మార్టేరులో రజకులకు కేటాయించినచెరువును అమ్ముకునిదుర్మార్గపు రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. ఇళ్ల పట్టాలకు వసూళ్ల చేసిన సొమ్మును వెనక్కి ఇవ్వాలని లేకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో దిగమర్రు -కొవ్వూరు హైవే రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని, వశిష్ట గోదావరిపై పి గన్నవరం నుండి కోడేరు వరకు బ్రిడ్జి నిర్మాణం చేపడితే మార్టేరు కేంద్ర బిందువు అవుతుందన్నారు. మార్టేరు తోక పేట నుండి కొట్టాల పరవరుకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని మార్తేరు తోక పేట వరకు సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెలగల బుల్లిరామి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి కోనాల శ్రీనివాసరెడ్డి,, మండల తాసిల్దార్ వై రవికుమార్ ఎంపీడీవో ఎంఎస్ ప్రభాకర్ రావు క్లస్టర్ ఇంచార్జ్ కర్రీ అచ్యుతారామిరెడ్డి, తేతలి రాజారెడ్డి జనసేన మండల అధ్యక్షులు కోయ కార్తీక్, ఆలీ, బిజెపి మండల అధ్యక్షులు రవి, నీటి సంఘం అధ్యక్షులుఇందుకూరి వెంకట నరసింహరాజు, కడలి ఏడుకొండలు సత్తిసాయి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సుప్రీం తీర్పు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు.



**పోడూరు /ఆచంట, జూన్ 13,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అధికారాన్ని అడ్డు పెట్టుకుని సంవత్సర కాలంగా ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వానికి సుప్రీం కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని వైసీపీ నాయకుడు వైట్ల కిషోర్ కుమార్ అన్నారు. ఆచంట లో శుక్రవారం విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా ఇచ్చిన హామీలు మర్చిపోయి,పథకాల అమలు పక్కనపెట్టీ వైసీపీ నేతలే టార్గెట్ గా అక్రమ కేసులతో అరాచకం సృష్టిస్తున్న కూటమి ప్రభుత్వ అరాచకానికి పరాకాష్టగా కొమ్మినేని నీ అరెస్ట్ చేశారన్నారు. టి.వి.డిబేట్ లో ఒక జర్నలిస్ట్ మాట్లాడిన మాటలను సాక్షి యాజ మాన్యానికి,జగన్మోహన్ రెడ్డి కొమ్మినేని కి అంటగడుతూ అక్రమ కేసులతో అరెస్ట్ చేయడాన్ని సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుపట్టిందన్నారు. వ్యక్తుల వాక్ స్వాతంత్రాన్ని కూడా అణిచివేసే ఎమర్జెన్సీ నడుస్తుందని చెప్పిందని ఈ తీర్పుతోనైన ప్రభుత్వం కళ్ళు తెరచి పరిపాలన వైపు దృష్టి సారించాలన్నారు. కక్షసాధింపులు మానుకోండి,లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు

# సిపిఐ బద్వేలు పట్టణ కార్యదర్శిగా రెండవసారి పెద్దులపల్లి బాలు ఎన్నిక



**బద్వేల్ జూన్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డు లోని జె.వి.భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 11వ పట్టణ మహాసభలు జరిగాయి. ఈ మహాసభ అనంతరం పట్టణ సమితి నూతన కౌన్సిల్ 35 మంది తో ఎన్నిక జరిగింది. కార్యవర్గ సభ్యులుగా 15 మంది ఎన్నిక అయ్యారు పట్టణ కార్యదర్శిగా 2 వ సారి పెద్దలపల్లి బాలు ఎన్నిక అయ్యారు. ఈ కమిటీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య జిల్లా కార్యదర్శి గాలి చంద్ర బద్వేల్ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్వేల్ ప్రాంతం ఇంచార్జి వీరశేఖర్ లు యొక్క పర్యవేక్షణలో ఈ కమిటీ ఎన్నిక జరిగింది అనంతరం పట్టణ కార్యదర్శిగా ఎన్నికైన పెద్దలపల్లి బాలు మాట్లాడుతూ....నేను విద్యార్థి యువజన సంఘాల్లో పనిచేస్తూ నేడు పార్టీ ప్రధాన బాధ్యతలు నిర్వర్తించడం అందునా రెండవసారి తిరిగి ఎంతో నమ్మకంతో పార్టీ నన్ను నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు అదే విధంగా భవిష్యత్తులో పేదలు శ్రామికుల కోసం జరిగే అనేక పోరాటాలకు రూపకల్పన చేసి బద్వేల్ పట్టణ అభివృద్ధికి తీసుకోవాల్సిన ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని తద్వారా పేదలకు నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించేందుకు ప్రభుత్వం యొక్క ఫలాలు ప్రజలందరికి అమలు చేసే దిశ గా పోరాటాలు నిర్వహిస్తానని పార్టీని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## పవర్ వీడర్ పరికరాలు అందించిన పాతపట్నం మండల నాయకులు.



**పాతపట్నం జూన్ 13ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు శుక్రవారం నాడు పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాతపట్నం మండలం తిడ్డిమి గ్రామానికి చెందిన పసుపు రెడ్డి మహేష్ ,దాసుపురం గావిరేసు రైతు కుటుంబాలకి సబ్సిడీ ద్వారా పవర్ వీడర్ పరికరాలు అందించిన పాతపట్నం మండల నాయకులు.

## వాటర్ ట్యాంకులు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న కూటమి నాయకులు

రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 13** పోలవరం మండలం పోలవరం పంచాయతీ చేపల మార్కెట్లో కృష్ణారావు పేట, పట్టి సీమ పంచాయతీ బంగారమ్మ పేట వాటర్ ట్యాంకులు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి నాయకులతో కార్యకర్తలతో ప్రజా ప్రతినిధులతో కొబ్బరికాయలు కొట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ , జనసేన మండల అధ్యక్షులు గునపర్తి. చిన్ని, నీటి సంఘం ప్రెసిడెంట్ పాదం ప్రసాద్, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ పోతుల శ్రీను, జనసేన మండలం పార్టీ అధ్యక్షులు గునపర్తి చిన్ని, మండల ప్రధాన కార్యదర్శి నులకని రాంబాబు, పంచాయతీ సర్పంచ్ సబ్బవరపు. శ్రీరామ్మూర్తి, కుంచె. దొరబాబు,కొణతల. ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ వై. కొండల రావు, ఆర్డబ్ల్యూసీ గంగరాజు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలంపాడు సాయిబాబా ఆలయానికి భారీ విరాళం...



**జూన్ 13 విజయవాడ(ప్రజాజ్యోతి)** ముత్యాలంపాడు సాయిబాబా ఆలయానికి భారీ విరాళం అందింది. విజయవాడ స్థానికులైన పాతర్ల పాటి దివాకర్ దంపతులు జర్మనీలో స్థిరపడిన వారి కుమారుడైన పాతర్ల పాటి సాయిరాం దంపతులు అందించిన లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీ చైర్మన్ గౌతమ్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గౌతం రెడ్డి పాతర్ల పాటి దివాకర్ దంపతులను ఘనంగా సత్కరించి వారి కుమారునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం దివాకర్ దంపతులు భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించి సాయిబాబాను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## యస్వీయూ లో ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికేట్ పరిశీలన





**జూన్ 13 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి పక్షాన శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం నిర్వహిస్తున్న ఏపిపిజిసెట్-2025 పరీక్షలు 9/6/2025 తేదీ నుండి ప్రారంభమై 12/6/2025 పూర్తయ్యాయి. అయితే ఫిజికల్ ఎడ్యుకేషన్ లో పిజి చేరదలచిన వారు ఏపిపిజిసెట్-2025 ఎంట్రన్స్ రాయడంతో పాటు, వారు 100 మార్కులకు ఆటల్లో పాల్గొన్న సర్టిఫికేట్లు సమర్పించవలసిన వుంది. యస్వీయూలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులకు సర్టిఫికేట్ పరిశీలన కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు ఈ రోజు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపిపిజిసెట్-2025 ద్వారా ఎం.పిఎడ్ లో చేరడానికి 438 మంది దరఖాస్తు చేసుకోగా,349 మంది పరీక్ష రాశారని, వారి స్పోర్ట్స్ గేమ్స్ సర్టిఫికేట్లు జూన్ 13,14 తేదీలలో యస్వీయూ ఫిజిక్ ఎడ్యుకేషన్ విభాగంలో పరిశీలించి , మార్కులు వేస్తారని తెలిపారు. ఎంతో పకడ్బందీగా, రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కన్వీనర్ ఆచార్య పి సి వెంకటేశ్వర్లు ఏర్పాట్లు చేశారని అన్నారు. ఈ సర్టిఫికేట్ల పరిశీలనకు ఆచార్య పాల్ (నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు, ) ఆచార్య శ్రీనివాస్ (శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం,) ఆచార్య రామ సుబ్బారెడ్డి (యోగివేమన విశ్వవిద్యాలయం, కడప) ఆచార్య శివశంకర్ రెడ్డి ( శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం) నిపుణులగా వచ్చారు.

## మనిషి జీవితాన్ని మార్చగల శక్తి చదువుకు మాత్రమే ఉంది...

**రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తోంది...**

**పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే తల్లికి వందనం పథకం...**

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**



**జూన్13 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** చదువుకు మనిషి నాగరికతను మార్చడంతో పాటు జీవితాన్ని మార్చగల శక్తి ఉందని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. విజయవాడలోని గురు నానాక్ కాలనీలో మణికంఠ నూతనంగా ఏర్పాటు చేసిన చుబ్బి పాఠశాలను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం తుడా చైర్మన్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల తరగతులను గదులను ప్రారంభించి విలువలతో కూడిన విద్యను అందించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. మనిషి యొక్క స్థితిని గతిని మార్చగలగే శక్తి చదువుకు ఉందని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అదేవిధంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు రాష్ట్రంలో చదువుకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలియజేశారు. డబ్బు లేదన్న కారణంతో ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని తీసుకుని వచ్చి ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి 15,000 చొప్పున గురువారం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అందరి విద్యార్థుల తల్లుల ఖాతాకు నగదు జమ చేయడం జరిగిందని వివరించారు.

# మండలంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపార దోపిడీని అరికట్టాలి

**యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు, లను స్కూల్లో విక్రయిస్తున్న విద్యా సంస్థలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలి**

**పట్టణంలోని శ్రీవాణి పాఠశాల గుర్తింపు రద్దు చేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**

**నంద్యాల జిల్లా : బ్యూరో జూన్ 13(ప్రజా జ్యోతి)** బేతంచర్ల పట్టణం లో సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అంగడి సరుకుగా మారుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ నందు బహిరంగంగా విచ్చలవిడిగా బుక్స్ అమ్ముతుంటే అడ్డుకొని పాఠశాల గుర్తింపు రద్దుచేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని ధర్నా నిర్వహించి అనంతరం బేతంచర్ల మండలంలోని అన్ని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి సోమశేఖర్ కు ఎంఈఓ కార్యాలయం వద్ద ఫిర్యాదు చేశారు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్ అధ్యక్షతన ధర్నా నిర్వహించి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ మాట్లాడుతూ కేవలం ధనార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా బహిరంగంగా విద్యాసంస్థలను అంగళ్లుగా మార్చి బుక్స్, యూనిఫామ్ పేరుతో అక్రమ వ్యాపారం చేస్తుంటే అధికారులు మాత్రం ఆవైపుగా చూడకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు? మరోవైపు మేము నిర్ణయించిందే ఫీజు, ప్రభుత్వ నిబంధనలు మా దగ్గర పని చేయవని వేలాది రూపాయలను అడ్మిషన్ ఫీజుల రూపంలో తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు, విద్యాసంస్థలను వ్యాపార సామ్రాజ్యాలుగా మార్చుకుని మా వద్ద మాత్రమే కొనాలి అనే హుకుం జారీ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు చేసేది లేక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు కనీస మౌలిక వసతులు, అర్హులైన ఉపాధ్యాయులు లేకుండానే ఎన్నికల ప్రచారం తలపించే విధంగా రంగురంగుల కరపత్రలతో అసత్య ప్రచారాలు నిర్వహిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక




దోపిడిని అరికట్టి యూనిఫామ్ బుక్స్ షూ టై బెల్టు లను విక్రయించే విద్యాసంస్థలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేసి వారిపై క్రిమినల్ కోసం నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు ఏళ్లకృష్ణ, మధు, దుస్వంతు, నాగరాజు, సురేష్, ఇద్రుస్ ,విజయ్, గణేష్, మున్నా, తిరుపాలు, అక్రమ్, కదీర్ తదితరులు పాల్గొన్నారు.

# దారి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి ఋణపడి ఉంటాం

## బాచుపల్లి బుడగ జంగాల కాలనీ వాసులు





**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలం బాచుపల్లి గ్రామం లో బుడగ జంగాల కాలని కి కొన్ని సంవత్సరాలనుండి దారి లేక ఇబ్బంది పడ్డారు ఇటీవల మన గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ. గుమ్మనూరు జయరాం ని మరియు ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ బాచుపల్లి గ్రామ బుడగ జంగాల కాలనీ వాసులు కలిసి సమస్యను వివరించడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఈరోజు గుత్తి తహశీల్దార్ ని మరియు గుత్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ని బాచుపల్లి గ్రామానికి పంపించి కాలనీ వాసులకు దారి సమస్యను పరిష్కరించడం జరిగింది.. ఈసందర్భంగా బుడగ జంగాల కాలనీ వాసులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలనుండి మా సమస్యను ఎంతోమంది ఎమ్మెల్యేలు వచ్చినా పట్టించుకోలేదని ఇప్పుడు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మరియు ఆయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ కి సమస్యను వివరించగానే స్పందించి పరిష్కరించారు వారి ఋణం ఈ జన్మలో మరచిపోమని హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.. ఈకార్యక్రమంలో గుత్తి పట్టణ మరియు మండల ముఖ్యనాయకులు మరియు బాచుపల్లి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# లోవోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తాం. ఎమ్మెల్యే పితాని

**పోడూరు /పెనుమంట్ర, జూన్ 13,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** గ్రామాల్లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మార్టేరు పెద్ద వీధి, నాయి బ్రాహ్మణుల వీధిలో రూ. ఆరు లక్షల రూపాయలతో నిర్మించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలా నిత్యవసర వస్తువు అయిన విద్యుత్ సరఫరా లో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎలక్ట్రికల్ పోల్స్ పీటర్లు కండక్టర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు

**నూతన విద్యా విధానంతో సమూల మార్పులు.....**

ప్రభుత్వ పాఠశాలలో బలవటం చేసేందుకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు నూతన విద్యా విధానానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని అన్నారు. ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణ ఇచ్చి, నూతన విద్యా విధానంలో పెను మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి దొడ్డి బియ్యాన్ని పాలిష్ పట్టి పంపిణీ చేసేవారని ఈ ఏడాది నుండి సూపర్




ఫైన్ సన్న రకాలను సరఫరా చేస్తూ నాణ్యమైన బియ్యంతో పిల్లలందరూ ఆరోగ్యంవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు అంతేకాకుండా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగు షూ బెల్ట్ విద్యా సామాగ్రిని అందజేయడం జరుగుతుందన్నారు. ప్రపంచ దేశాల్లో ఒకే యూనిక్ నెంబర్ తో ఐడెంటి కార్డు ఇచ్చేలా అపార్ కార్డులను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏఈజీ నాగేశ్వరరావు, తేతలి రాజారెడ్డి, కర్రీ అచ్యుత్ రామిరెడ్డి, ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పడం చీరకు జాతీయ గౌరవం

**ఓడీఓపి కింద కేంద్ర అవార్డు ప్రకటన జూలై 14న ఢిల్లీలో అవార్డు స్వీకరణ**

**చీరాల కుప్పడం పట్టు చీరకు జాతీయ స్థాయిలో అవార్డు.**

**కేంద్రం ఒడీఓపి కింద ప్రకటించిన ప్రతిష్ఠాత్మక గౌరవం.**

**చేనేత వృత్తికి పునర్జీవం - కుప్పడం చీరలకు జాతీయ మార్కెట్లో విశిష్ట స్థానం.**

**బాపట్ల జూన్ 13 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** చీరాల ప్రసిద్ధి గాంచిన కుప్పడం పట్టు చీరకు కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చింది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి ఓడి ఓపి పథకంలో భాగంగా ఈ అవార్డు లభించనుంది. జూలై 14న న్యూఢిల్లీ ప్రగతి మైదానంలో జరిగే కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అవార్డును అందుకోనున్నారు. సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన ఈ చీరలు ఇప్పటికే మార్కెట్‌లో మోతాదైన డిమాండ్‌ను కలిగి ఉన్నాయి. తాజాగా ప్రకటించిన అవార్డుతో మరింత ప్రాచుర్యం పొందనున్నాయి. కేంద్ర బృందం జనవరిలో బాపట్లను సందర్శించి ప్రదర్శనను పరిశీలించిన నేపథ్యంలో ఈ అవార్డు ఖరారైంది. చేనేత కార్మికులకు ఇది పునరుత్థానానికి దోహదపడుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. చేనేతకు చీరాలలో స్థిరమైన గుర్తింపు



లభించడంతో పరిశ్రమ పునర్జీవించనుందని ఆశలు నెలకొన్నాయి.

## ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన...ఏలూరు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, కోచ్‌లు..





**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 13** ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార శాప్ డైరెక్టర్‌గా నియమితులైన కొవ్వాసు జగదీశ్వరిని కార్యాలయంలో ఏలూరు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, కోచ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి సాలువ, పుష్పగుచ్ఛములను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి ఏలూరు డీఎస్ఏకు అధికారికంగా వచ్చిన నియామకపత్రాలను శాప్ డైరెక్టర్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, కోచ్‌లు పాల్గొన్నారు.ఐ

## స్వచ్ఛందంగా నిషేదిత హారన్స్ తొలగించిన జీప్ సుమో డ్రైవర్లు.

**వారి నిబద్ధతను ప్రశంసించిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు.**



**జూన్ 13 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జీప్ అండ్ సుమో అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో విష్ణు నివాసం వద్ద 50 వాహనాల నిషేధత హరన్స్ డ్రైవర్లు తొలగించారు. గత కొన్ని రోజుల నుండి వివిధ ప్రదేశాల నుంచే వస్తున్న భక్తులకు నిషేదితహారన్ సౌండ్స్ ద్వారా ఇబ్బందులు కలుగుతున్నాయి అంటూ పోలీసులకు భక్తులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అనేకమార్లు నిషేధిత హారన్ కలిగి ఉన్న జీపు, సుమోల డ్రైవర్లపై కేసులను నమోదు చేసిన ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది.ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సహకరించిన జీపు, సుమో డ్రైవర్లకు ధన్యవాదాలు తెలిపిన ట్రాఫిక్ డిఎస్పి ఇంకా ఎవరైనా నిషేధిత హారాలు కలిగి ఉంటే జీవు, సుమో యూనియన్ నాయకులే నిషేధిత హారన్స్ ను తొలగించాలని ఆదేశించిన ట్రాఫిక్ పోలీసు సిబ్బంది.పోలీసు వారికి పూర్తిగా తమ వంతు సహకరిస్తామని వెల్లడించిన జీప్ అండ్ సుమో డైవర్స్ అసోసియేషన్ నాయకులు. మరోసారి వివిధ ప్రాంతాల నుంచి తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నడుచు కొంటమని పోలీసులకు హామీ ఇచ్చిన జీపు అండ్ సుమో డ్రైవర్ అసోసియేషన్ నాయకులు.పోలీస్ నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత హారన్స్ ఎవరైనా కలిగి ఉంటే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరించిన ట్రాఫిక్ డిఎస్పి

## నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన గుంటుపల్లి హరిబాబు



**నంద్యాల జిల్లా : బ్యూరో జూన్ 13(ప్రజా జ్యోతి)** నంద్యాల టేక్కే మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు బాధ్యతలు స్వీకరించారు .. అనంతరం కార్యాలయ సిబ్బంది కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు . రైతులకు ఏ కష్టం వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తానన్నారు . ఈ బాధ్యత తీసుకున్న అనంతరం మరింత బాధ్యత నాపై పెరిగిందని రైతులకు కచ్చితంగా అండగా ఉంటామన్నారు . అలాగే నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి , మంత్రులు నారా లోకేష్ కి ఎన్ఎండి ఫరూక్ కి మరియు టీడీపీ నాయకులకు అధికారులకు శ్రేయోభిలాషులకు అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు.

## పేదవారికి సేవ చేస్తున్న ఆ నలుగురు సేవా సమితికి రూ: 5000 విరాళం



**గుంతకల్లు జూన్ 13 (ప్రజా జ్యోతి):** స్థానిక గుంతకల్లు పట్టణానికి చెందిన ఆనంద్ కుమారుడి యొక్క పుట్టిన రోజు సందర్భంగా పేదలకు, అనాథలకు సేవ కార్యక్రమాలు చేస్తున్న ఆ నలుగురు సేవా సమితికి ఆనంద్ తన వంతు తోడుగా 5000 రూపాయలు విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆ నలుగురు సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ ఆ నలుగురు సేవా సమితి సభ్యులు తరపున ఆనంద్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ అదే విధంగా వారి కుమారుడు ప్రజ్వల్ సాయి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక..

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణ పనులను ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక బృందం పరిశీలించింది. అనంతరం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ టీవీ కట్టమని కలిసి పలు సమస్యలపై చర్చించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో ఏర్పడిన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణం ఇప్పటికే పూర్తి కాకపోవడం సిగ్గుచేటని తెలిపారు. ప్రభుత్వం ఇన్నాళ్లు కాలయాపన చేయడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మెంటాడా లో ఉన్న కుంటినవలసలో నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉన్నాయని వాటిని వేగవంతం చేయాలని కోరారు. ఈ సమస్యలన్నింటిపై యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కట్టమని కలిసామని ఈ సమస్యల పరిష్కారానికి వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రభుత్వం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం పై చిన్న చూపు ఆపాలని విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఎంతగానో తోడ్పడుతుందని కావున ఈ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. ఇదే సందర్భంలో గిరిజనులకు అధిక శాతం కోటా కేటాయించాలని కోరారు. ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బృందం లో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.శ్రీనివాస, ఉపాధ్యక్షులు కె.విజయయగౌరి, వేదిక నాయకులు వెంకటరావు, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ ఉన్నారు.అజ శర్మ ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి





# తల్లికి వందనం నిధులు వెంటనే విడుదల చేయాలి







**ఎటువంటి షరతులు లేకుండా అందరికి తల్లికి వందనం నిధులు ఇవ్వాలి.**

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో తల్లికి వందనం విడుదల చేయాలని కాంప్లెక్స్ నుండి మయూరి జంక్షన్ మీదుగా మరల కాంప్లెక్స్ వరకు నిర్వహించి అనంతరం కాంప్లెక్స్ ఎదురుగా మనవహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.రాము మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం తల్లికి వందనం నిధులు జూన్ 12 కి విడుదల చేస్తామని వచ్చే నెలకి దాటవేయడం సరికాదన్నారు. అధికారంలోకి రాకముందు గత ప్రభుత్వం అమ్మ ఒడిలో అనేక షరతులు పెట్టిందని మా ప్రభుత్వం అధికారంలోకొస్తే ఎటువంటి షరతులు లేకుండా అందరికీ 15000 రూపాయలు తల్లికి వందనం ఇస్తామన్న హామీ ఏమైంది అన్నారు. కూటమి నాయకులు ఏడాది పాలనలో హామీలు అమలు చేసాము అని ప్రగల్భాలు పలుకుతున్నారని ఇది రాష్ట్ర ప్రజలను మోసం చెయ్యటం తప్ప మరొకటి కాదని విమర్శించారు. తల్లికి వందనం పథకంలో విద్యార్థికి 13 వేలు మాత్రమే జమ చేస్తున్నారని ,2 వేలు స్కూళ్లు, కాలేజీల అభివృద్ధి పనుల కోసం మినహాయింపు ఇస్తున్నారు. అలాగైతే మరి ప్రైవేట్, కార్పొరేట్ విద్యార్థుల నుండి ఎందుకు వసులు చేయడం. దీనికి బదులు 13000 రూ లే ప్రకటించ వచ్చు కదా అని దుయ్యబట్టారు. దానితో పాటు అనేక అసంబద్ధ నిబంధనల పేరుతో విద్యార్థుల సంఖ్యను కుదింపు చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. కరెంటు 300 యూనిట్లు వినియోగిస్తే అర్హులు కారు అనే నిబంధనను గతంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యతిరేకించారనీ మరి ఇప్పుడు అతనే మరల అదే నిభందనలను కొనసాగిస్తున్నారు అని తెలిపారు. ఆ నిబంధన తొలగించాలని కోరారు. దానితో పాటు ఫోర్ వీలర్ వెహికిల్ నిబంధనను తీసివేయాలి అని డిమాండ్ చేశారు. ఒక కుటుంబంలో పాఠశాల, డిగ్రీ చదివే విద్యార్థులు ఉంటే.. ఒక్కరికి మాత్రమే ఏదైనా పథకం వర్తిస్తుంది. ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు ఫీజు రీయింబర్స్ మెంట్ కు లింక్ పెట్టడం సరికాదు అని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ఎటువంటి షరతులు లేకుండా తల్లికి వందనం అందరికి 15000 చొప్పున ఇవ్వాలని లేని పక్షంలో తల్లిదండ్రులు, విద్యార్థులను ఐక్యం చేసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు ఎం. వెంకీ, పి.రమేష్, రాజు జిల్లా ఉపాధ్యక్షులు సి. హెచ్ వంశీ, ఆర్. శిరీష, ఎస్ సోమేష్ జిల్లా నాయకులు భారతి, రమణ, నాని, జగదీష్, మురళి,చైతు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# నాగవంశం కులాన్ని తొలగించడం అన్యాయం





**బీసీ జాబితాలో తిరిగి నాగవంశం కులాన్ని చేర్చాలి**
**పదేళ్లుగా కుల ధ్రువీకరణ పత్రాలకు ఇబ్బందులు**
**ఉన్నత చదువులు , స్కాలర్ షిప్ కు ఆమడ దూరంలో విద్యార్థులు**
**ప్రభుత్వం పునరాలోచన చేసి బీసీలకు న్యాయం చేయాలి**
**తెలంగాణ నగవంశం సంఘం అధ్యక్షులు సాంబశివ రావు ,ఉపాధ్యక్షులు లక్ష్మణ్**



**హైదారాబాద్ , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి వలస వచ్చి తెలంగాణ ప్రభుత్వంలో స్థిర పడ్డామనే నెపంతో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ నాగవంశం సంఘం అధ్యక్షులు బుగత సాంబశివ రావు ,ఉపాధ్యక్షులు గరికి లక్ష్మణ్ అన్నారు. తొలగించిన 26 కులాలలో ఒక్కటైనా నాగవంశం కులాన్ని బీసీ జాబితాలో తిరిగి చేర్చాలని బీసీ వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక 26 బీసీ కులాలను అన్యాయంగా తొలగించిందన్నారు. నాటి నుండి పిల్లల చదువుల కొరకు ,స్కాలర్ షిప్ ల కొరకు అధికారులు కాస్ట్ సర్టిఫికెట్లు మంజూరు చేయకపోవడం తో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీటితో పాటు ప్రభుత్వం ప్రజలకు కల్పించే ఏ ఒక్క స్కీం కూడా పొందలేకపోతున్నమని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలగించిన 26 కులాలను బీసీ జాబితా లో చేర్చాలన్నారు. బీసీ కమిషన్ ఏర్పాటు అయ్యాక కమీషన్ ను కలిసి తమ సమస్యను విన్నవించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జర జాపు కృష్ణారావు , కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కె వెంకటేష్, బుగత హరి, కర్రి కృష్ణ ,తదితర నాగవంశం సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "హెల్మెట్ ధరించడం జీవితాన్ని రక్షించే ఒక్క అడుగు"





**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** గంట్యాడ మండలం,
మోటార్ సైకిల్ ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించడం ఒక్కోరికి తప్పనిసరి. ఇది కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాదు, ప్రియమైన జీవితాన్ని కాపాడుకునే మార్గం. హెల్మెట్ ధరించడం ద్వారా తలపై ఏర్పడే గంభీరమైన గాయాల నుండి తప్పించుకోవచ్చు.

- తలపై పడే దెబ్బల నుండి 70% వరకు రక్షణ ఇస్తుంది.
- ప్రమాద సమయంలో మరణాలను 40% తగ్గిస్తుంది.
- హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే, ట్రాఫిక్ చట్టం ప్రకారం జరిమానా/శిక్ష ఉంటుంది.
- ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు హెల్మెట్ ధరించమని చెప్పాలి.
- పాఠశాలలు, కళాశాలలలో హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.
- సామాజిక మాధ్యమాల ద్వారా హెల్మెట్ ప్రాధాన్యతను ప్రచారం చేయాలి.

"హెల్మెట్ ధరించడం %-% ఒక్క సెకనులో తీసుకునే జాగ్రత్త, కానీ జీవితంపై శాశ్వత ప్రభావం!" ప్రతి ఒక్కరూ ఈ సందేశాన్ని పాటించి, సురక్షితమైన ప్రయాణానికి దోహదపడాలి.

సురక్షితమైన ప్రయాణాలు సుఖజీవితాల హామీ. సిఐ రూలర్ లక్ష్మణరావు మరియు ఎస్ఐ సాయి కృష్ణ, మరియు కానిస్టేబుల్స్ అవగాహన సదస్సు కల్పించారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతులకు శ్రద్ధాంజలి..






**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టు రాము:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల శృంగవరపుకోట అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించడం జరిగిందని %చీజజ% ఆఫీసర్ డాక్టర్ జి ఈరన్న తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు మాట్లాడుతూ భారతదేశం నుంచి లండన్ వెళ్లే ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్ లో కూలిపోయిన పెను ప్రమాదంలో సుమారు 300 పైగా భారతీయులు విదేశీ పౌరులతో పాటు మెడికల్ కాలేజ్ డాక్టర్లు మరణించడం చాలా విషాదకరమని అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కళాశాలలోని ఎన్సిసి విద్యార్థులు ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ జి ఈరన్న ఆధ్వర్యంలో విమాన ప్రమాద మృతులకు కొవ్వొత్తులు వెలిగించి ప్రగాఢ నివాళులు అర్పించారు మృతుల ఆత్మకు శాంతి కలగాలని మౌనాన్ని పాటించారు ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

## సెకండరీ గ్రేడ్ టీచర్స్ మాన్యువల్ కౌన్సిలింగ్ కు ఆమోదించిన మంత్రి నారా లోకేష్‌కి, ఎమ్మెల్సీలకు ధన్యవాదములు తెలిపిన సందే మాధవరావు



**గుంతకల్లు జూన్ 13 (ప్రజా జ్యోతి):** సెకండరీ గ్రేడ్ టీచర్స్ మాన్యువల్ కౌన్సిలింగ్ కు ఆమోదించిన నారా లోకేష్ కి, కౌన్సిలింగ్ సంక్షోభం పరిష్కరిం చిన పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ఇతర ఎమ్మెల్సీలకు ఉపాధ్యాయ విద్యార్థి తల్లిదండ్రుల చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ సందే మాధవరావు,మరియు సభ్యులు గోవిందరావు, సుధాకర్,రామకృష్ణ, రామ్మోహన్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా సందే మాధవరావు మాట్లాడు తూ ఇటీవల ఉపాధ్యాయ బదిలీల కౌన్సిలింగ్ నందు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా జరపటానికి అధికారులు దృఢనిశ్చయంతో ఉన్న సందర్భంలో ఉపాధ్యా యులు భయాందోళనకు గురై వెబ్ కౌన్సిలింగ్ వల్ల జరుగు తీవ్ర అవరోధములను ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ మొండి వైఖరితో మాన్యువల్ కౌన్సిలింగ్ జరుపుటకు ఏర్పాట్లు చేయడము తో ఉపాధ్యాయులు యొక్క తీవ్ర మనోవేదనకు గురి అయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున ధర్నాకు,ఆందోళనకు దిగి రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగం తీవ్ర అలజడికి గురైనది. అయితే పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి దీనివల్ల జరుగు నష్టాలను తెలుసుకొని యుద్ధ ప్రాతిపదికన ఇతర గ్రాడ్యుయే ట్ ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవి రావు,శ్రీకాంత్, రాజశేఖర్,ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మొదలగు ఎమ్మెల్సీ బృందం మానవుల వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ఉపాధ్యాయులు మనోభావా లను గుర్తించి వారు కోరిన విధంగా మాన్యువల్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నిర్ణయం పట్ల ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాలు అందరూ హర్షం వ్యక్తం చేశారు అన్నారు. ఉపాద్యాయులు సంతోషంగా వారు తగిన,కోరుకున్న బదిలీ స్థానాలు వెళ్ళటానికి మార్గం సుగమం చేశారు. త్వరలో ఉపాధ్యాయ సమస్యలు అన్ని పరిస్కరించగలం అని ఎమ్మెల్సీలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలకు మరియు మానవుల వనరుల శాఖ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఉపాధ్యాయ విద్యార్థి తల్లిదండ్రుల చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సందే మాధవరావు,మరియు సభ్యులు గోవిందరావు, సుధాకర్, రామకృష్ణ, రామ్మోహన్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాళ్లపూడి తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్. లక్ష్మీ లావణ్య



**తాళ్లపూడి, జూన్13, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల నూతన తహసిల్దార్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఎన్. లక్ష్మీ లావణ్య ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నుండి సాధారణ బదిలీలలో భాగంగా తాళ్లపూడి మండలానికి రావడం జరిగిందని అన్నారు. అధికారుల సమన్వయంతో మండలంలోనిప్రజాసమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కార దిశగా పనిచేస్తానని ఆమె తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 6 గంటలకు కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో యోగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటుప్రజలుకూడాపాల్గొనవచ్చునని తెలియజేశారు. మండల తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు శు భాకాంక్షలు తెలియజేశారు

## తాళ్లపూడి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలప్రతిభావంతులకు ఉపకార వేతనాలు





**తాళ్లపూడి, జూన్13, ప్రజాజ్యోతి న్యూస్** జాతీయ ప్రతిభా పురస్కార ఉపకార వేతనాలకు తాళ్ళపూడి శ్రీ పరస పద్మ రాజారావు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులు పెంటా, మహిమ రాజు, వంగూరి మురళీకృష్ణ, సిర్రా రాచెల్ శాంతి ఎంపిక అయినట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సి. హెచ్. సుబ్బలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అర్హత పరీక్షలను నిర్వహిస్తుం దని అన్నారు. అర్హత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి సంవత్సరానికి ?12000/- చొప్పున (నాలుగు సంవత్సరాల కాలవ్యవధిలో) 48000 రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది అని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక బోధన చేసిన సందర్భంగ విద్యార్థులు ఈ అర్హత సాధించడం జరిగిందని ఉపాధ్యాయులం దరికి అభినందనలు తెలియజేస్తున్నానని ఆమె అన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** బావ సార క్షత్రియ కళ్యాణ మండపం పామిడి నందు ఈనెల (15-06-25)లి తేదీ ఆదివారంలి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లిబెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. లి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల లికంటి ఆపరేషన్లకు లిఉచితముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు .కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు రఘువీర్ కోరారు.

## ప్రభుత్వం ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు పరచాలని ఐఎఫ్టియు నిరసన




**గుంతకల్లు జూన్ 13 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలుపరచాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టి యు) బి.సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆటో మోటార్ కార్మికులకు ఎన్నికల హామీలుగా ఇచ్చిన జీవో నెంబర్ 21 ఆటో మోటార్ కార్మిక రంగానికి వ్యతిరేకంగా ఉన్నదని అధిక పెనాల్టీలను కార్మికుల నుండి దోచుకునడా నికి ఉన్నదని తాము అధికారం లోకి వస్తే రద్దు చేస్తామని,ఆటో మోటార్ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు అధికంగా ఉన్నాయని వాటిని తగ్గిస్తామని, వాహన మిత్ర పథకం కింద ప్రతి కార్మికుడికి 15000 రూపాయలు అందజేస్తామని,ప్రతి డైవరు వాహన కొనుగోలుకు ఐదు శాతం వడ్డీతో నాలుగు లక్షల రూపాయలు బ్యాంకు లోన్లు ఇప్పిస్తామని కార్మికులకు అనేక వాగ్దానాలను ఎన్నికల అప్పుడు కూటమి ప్రభుత్వం ప్రకటించడం జరిగినది. అయినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు అమలు పరచలేదుని శుక్రవారం స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్లో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్,ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్,రామ్ దాస్,ఆటో యూనియన్ నాయకులు గోపి, రామంజి,ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు షేక్షావలి, భాషా,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆహ్వానం




పోలవరం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు జూన్ 30వ తేదీతో ముగియనున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ కె.సజినీ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ, ప్రవేశాలు మే 19న ప్రారంభమయ్యాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జూన్ 30వ తేదీతో గడువు ముగుస్తుందని వివరించారు. ఈ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ వంటి నాలుగు ప్రధాన గ్రూపులు, తెలుగు మరియు ఇంగ్లీష్ మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా సైన్స్ గ్రూపులైన ఎంపీసీ, బైపీసీలకు అవసరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, బయాలజీ ల్యాబ్ పరికరాలు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించబడుతాయని, మధ్యాహ్న భోజనంతో పాటు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ కూడా విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. గతేడాది 10 మంది మెరుగైన ప్రదర్శన చేసిన విద్యార్థినిలకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ ద్వారా రూ.10,000 స్కాలర్‌షిప్ లభించిందన్నారు. గత విద్యా సంవత్సరం ఫలితాల్లో కళాశాల మొత్తం ఉత్తీర్ణత శాతం 76% కాగా, మొదటి సంవత్సరంలో 84.2%, రెండవ సంవత్సరంలో 55.5% ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రభుత్వ కళాశాలల ప్రాధాన్యతను తెలియజేయడానికి ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కలిగించే “క్యాంపియన్ కార్యక్రమం”ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు సంయుక్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత వసతులపై అభిప్రాయం కలిగించిన పలువురు విద్యావేత్తలు,స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తున్నారు. చివరగా, పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు తక్షణమే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేందుకు తమ ఎంపికను ఖరారు చేయాలని ప్రిన్సిపాల్ సజినీ పిలుపునిచ్చారు.

# అభివృద్ధికి ఆధారంగా రుణ ప్రణాళిక

### జిల్లా కలెక్టర్ నేతృత్వంలో 15,820 కోట్ల ప్రణాళిక సిద్ధం




**బాపట్ల జూన్ 13 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** అభివృద్ధి పథంలో బాపట్ల జిల్లా గట్టిగా అడుగులు వేస్తోంది. ప్రతి రంగానికీ అవసరమైన ఆర్థిక మద్దతును సమకూర్చేందుకు జిల్లా యంత్రాంగం, బ్యాంకింగ్ వ్యవస్థ సమన్వయంతో ముందడుగు వేస్తోంది. తాజాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.15,820 కోట్ల విలువైన వార్షిక రుణ ప్రణాళికను రూపొందించామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి వెల్లడించారు. బ్యాంకర్లతో కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రాధాన్యతా రంగాలతో పాటు ప్రాధాన్యత లేని రంగాల్లోనూ రుణ విస్తరణకు గణనీయమైన ప్రణాళికలు రూపొందించాం అని చెప్పారు. 7.51 లక్షల మందికి రుణాలు మంజూరు చేయడం లక్ష్యంగా ముందుకెళ్తున్నాం అని వివరించారు.

ముఖ్యాంశాలు ఇలా...

గత సంవత్సరం లక్ష సీసీఆర్సీ కార్డుల్లో కేవలం 23 వేల మందికే రుణం %-% ఈసారి లక్ష్యంతో ముందుకు....

పాత కార్డుల రీన్యువల్‌ను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశం...

పీఎం సూర్యఘర్ పథకానికి కేంద్రం నుంచి భారీగా 78 వేల కోట్ల మంజూరు %-% ఒక్క ఎస్‌హెచ్‌జీ కుటుంబానికి ?78 వేలు సబ్సిడీ...

36 కిసాన్ డ్రోన్లలో 33 అకౌంట్లు ఏర్పాటు 15 యూనిట్లకు డిపాజిట్ పూర్తి, మిగతావాటికి ఇన్‌ప్రిన్సిపల్ ఆమోదం సూచన...

పీఎం విశ్వకర్మ, ముద్ర రుణాలు, పశు బీమా వంటి పథకాలపై ప్రత్యేక దృష్టి...

జిల్లాలోని 62 వేల బంగారు కుటుంబాల అభివృద్ధికి పీ-4 మిషన్ కింద బ్యాంకుల భాగస్వామ్యం కీలకం...

జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకుల పాత్ర కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. “బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో ముందుకు సాగాలి. రుణాల మంజూరులో ఎటువంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలి” అని కలెక్టర్ ఆదేశించారు. వృద్ధి చెందుతున్న బ్యాంకింగ్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నదే కలెక్టర్ లక్ష్యం. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ప్రభుత్వ రంగ బ్యాంకే అని ప్రజల్లో స్పష్టత అవసరం అని పేర్కొన్నారు. బ్యాంకులు వృద్ధిలో భాగస్వామ్యంగా మారాల్సిన అవసరం అత్యవసరం. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల ప్రయోజనాలు చివరి అంచుల వారికీ చేరాలంటే, ఆర్థిక సంస్థల చొరవ తప్పనిసరి. బాపట్ల జిల్లా ఈ దిశగా నిలకడగా పయనిస్తోంది. కలెక్టర్ మురళి నాయకత్వంలో రూపుదిద్దుకుంటున్న ప్రణాళికలు, పట్టుదల జిల్లా అభివృద్ధికి బలమైన బాటగా మారుతున్నాయి.

# లింగ వివక్షను రూపుమాపుదాం: ఆర్డీవో శ్రీనివాస్

### పిసిపిఎన్డిటి యాక్ట్ పై డివిజనల్ స్థాయి సమీక్షా సమావేశం




**గుంతకల్లు జూన్ 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ఏరియా హాస్పిటల్ నందు సబ్ డివిజనల్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ మరియు సబ్ డివిజనల్ లెవెల్ అడ్వైజర్ కమిటీ పి సి పి ఎన్ డి టి యాక్ట్ 1994 పై రివ్యూ కార్యక్రమము ఆర్డీవో శ్రీనివాస అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో వాలంటరీ ఆర్గనైజేషన్ ఆర్డిటి వరకుమార్ మరియు మహిళా ప్రగతి సంఘం రమేష్, రాధా, ఈ సబ్ డివిజనల్ లెవెల్ అడ్వైజరీ కమిటీ మెంబర్స్ పీడియాట్రిషన్ రామాంజనేయులు, డాక్టర్ అరుణ, హరిత మరియు సూపర్డెంట్ డాక్టర్ జయవర్ధన్, రేడియాలజిస్ట్ డాక్టర్ పవన్ కుమార్ హాజరు కావడం జరిగింది. అదేవిధంగా డిస్టిక్ మీడియా డెమో సెక్షన్ నుండి డిప్యూటీ హెచ్ ఈ ఓ సత్యనారాయణ మరియు వేణు గోపాల్ ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ముఖ్యంగా ఈ కార్యక్రమం నందు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ లింగ వివక్షతను తగ్గించి ఆడపిల్లల నిష్పత్తిని పెంచాలని, భేటీ పడావో బేటి బచావో, కిషోర వికాస సాధికారత సాధించి మరియు మహిళా సాధికారత సాధించడానికి ఈ లింగ వివక్షత ను రూపుమాపితే సమాజంలో ఈ ఆడవారు యొక్క మహిళా సాధికారతను సాధించడానికి వీలవుతుంది. ఆడబిడ్డ రక్షించి మహిళల యొక్క సంఖ్యను పెంచుతూ మనం గౌరవించి ఆడబిడ్డ పుట్టిన వెంటనే ఆడ బిడ్డ మగ బిడ్డతో సమానంగా స్వీకరించి ఆడా మగ సమానమే అని ఒకటేనని ప్రభుత్వము ఆడబిడ్డకు మగ బిడ్డకు సమాన హక్కులు బాధ్యతలు ఇవ్వడం జరిగినందున ఈ సమాజంలో ఈ రుగ్మత ఈ లింగ వివక్షత రూపుమాపటానికి ప్రభుత్వం ఈ పీసీపీ ఎంపీ ఆక్ట్ 1994 చట్టాన్ని తీసుకొచ్చింది అందులో భాగంగానే ఈ సబ్ డివిజనల్ అప్రా ప్రేయట్ అథారిటీ కమిటీ మరియు సబ్ డివిజనల్ లెవెల్ అడ్వైజ్ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసి మన డివిజనల్ ఈ కార్యక్రమం యొక్క అమలు పనితీరుపై పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఏవైతే ఉన్నాయో ఆ హాస్పిటల్ లో ఈ మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ ని మన చేయడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేత పర్మిషన్లు తీసుకోవాలని తీర్మానించడం జరిగింది. ప్రభుత్వం కల్పించినటువంటి ఈ ఆర్ సి హెచ్ పోర్టల్ నందు ప్రతి గర్భం దాల్చిన ప్రతి మహిళ రిజిస్ట్రేషన్ చేయించిన తర్వాత వాళ్ళ యొక్క ఆర్ సి హెచ్ ఐ డి నెంబర్ ని క్రియేట్ చేసుకోవాలి. ఈ ఆర్ సి హెచ్ ఐ డి ని గర్భవతులు వైద్య సేవల కొరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు వైద్యశాల సందర్శించినప్పుడు ఈ ఆర్ సి హెచ్ నెంబర్ను తీసుకొని సేవలు పొందడానికి ఈ ఆర్ సి హెచ్ కార్డులో తమ వెంట తీసుకొని పోవడం వల్ల మనకి ఈ గర్భవతు లను మనము నూటికి నూరు శాతం రిజిస్ట్రేషన్ చేసు కోవడము ఎవరైతే గర్భవతులుగా రిజిస్ట్రేషన్ చేసుకోలేదు ఆ రిజిస్ట్రేషన్ కి అవకాశము దీని ద్వారా జరుగుతుంది. అదే విధంగా అబార్షన్ నివారించడానికి ఈ రిజిస్ట్రేషన్ అనేది ఉపయోగప డుతుంది. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లెటర్లేకుండా అబార్షన్ మందులు ఇవ్వరాదని ఆదేశించారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, తక్కువగా లింగ నిష్పత్తి ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాలను గుర్తించి ఆ వార్డు నందు వివిధ రకాల వార్డు నందు లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమాలు రూపొందించి, ప్రజలలో ఈ సామాజిక చైతన్యం తెచ్చి లింగ వివక్షత రూపుమాపడానికి కావాల్సిన టువంటి కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.

## సూపర్ సిక్స్ పథకంలో మొదటి సంక్షేమ పథకం తల్లికి వందనం

**అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అనర్హులు**



**13-06-2025 ( ప్రజా జ్యోతి రిపోర్టర్ )** వెల్దుర్తి మండలంలో ఈరోజు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందు ( ఏఐటీయూసీ అనుబంధం ) అంగన్వాడి అసోసియేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు లలితమ్మ ఆధ్వర్యంలో సిడిపిఓ లుక్ సార్ గారికి సూపర్వైజర్స్ పద్మ, సరస్వతి, శ్రీదేవి, సుగుణ, సునీత మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు చంద్రబాబు నాయుడు గారు తల్లికి వందనం పథకం నిన్న అమలు చేయడం జరిగింది. ఈ పథకానికి అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు గాని ఎవరు అర్హులు కారని పైగా అంగన్వాడి టీచర్లు హెల్పర్స్ మినీ అంగన్వాడీ టీచర్లు అందరూ ప్రభుత్వ ఉద్యోగులని ఆన్లైన్లో పొందుపరచడమైనది.. అలాగే రేషన్ కార్డ్ కొరకు దరఖాస్తు చేసుకోవడానికి వెళ్తే అక్కడ కూడా ప్రభుత్వ ఉద్యోగులని అప్లికేషన్ తీసుకోవడం లేదు. ప్రభుత్వం నుంచి అంగన్వాడికి సరఫరా చేస్తున్న సరుకులు నేరుగా అంగన్వాడి కేంద్రాలకే అందజేయాలని. ప్రీస్కూల్ పిల్లలకి వండి వడ్డించే మెనూ చార్జీలను కూడా వీలైనంత తొందరలో పెంచాలని. సూపర్ సిక్స్ పథకాలన్ని అంగన్వాడీలకి వర్తింప చేయాలని. ప్రతినెలా 5వ తేదీన గౌరవ వేతనం అలాగే బిల్స్ కూడా జమ చేయాలని. అంగన్వాడి కేంద్రాలకు పంపిణీ చేస్తున్న బియ్యం మైసూర్ బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కేవలం గౌరవ వేతనం తీసుకుంటున్న అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులని ఆన్లైన్లో పొందుపరచడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రభుత్వాన్ని మరియు అధికారులకి ప్రశ్నిస్తున్నామని లలితమ్మ గారు చెప్పడం జరిగింది వీలైనంత తొందరలో అంగన్వాడీలకి ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న పథకాలు అందజేసేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని. అంగన్వాడీలపై ఉన్న సమస్యలన్నీ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరలో పరిష్కారం చేయాలని రాష్ట్ర అధ్యక్షురాలు లలితమ్మ గారు తెలియజేయడం జరిగింది ఇందులో భాగంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు చాందిని నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సుజాత సంధ్య మరియు సెక్టార్ లీడర్లు రేణుక షమీనా ఈదమ్మ వరలక్ష్మి తదితరులు అంగన్వాడి సిబ్బంది పాల్గొనడం అయినది

## సమస్యలే నా బాధ్యత: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**ప్రజా దర్బార్‌లో ప్రజలతో ప్రత్యక్ష పరామర్శ**

**సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత**



**బాపట్ల జూన్ 13 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రజల సమస్యలే తనకు ముఖ్యం, వాటి పరిష్కారమే లక్ష్యమంటూ బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు నేరుగా ప్రజల మధ్యకు వచ్చారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం భారీగా జనాకర్షణకు గురైంది. వృద్ధులు, వికలాంగులు, మహిళలు, యువత ఇలా అన్ని వయో వర్గాల ప్రజలు వందల సంఖ్యలో హాజరై తమ విన్నపాలు, సమస్యలు వివరించారు. పెన్షన్లు, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సహాయాలు, విద్యాసంబంధిత సమస్యలు, వైద్య సహాయం వంటి అంశాలతో ప్రజలు ఎమ్మెల్యేకు వినతులు అందజేశారు. అత్యంత ఓపికగా, సహానుభూతితో స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత శాఖ అధికారులతో అదే సమయంలో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి దశలవారీగా చర్యలు తీసుకున్నారు. ప్రతి విన్నపాన్ని వ్యక్తిగతంగా గమనిస్తా. సమస్యల పరిష్కారం కోసం యంత్రాంగాన్ని వెంటాడుతాను. ఇది నా బాధ్యతగా భావిస్తున్నాను, అంటూ ఎమ్మెల్యే స్పష్టమైన సంకల్పాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది విధవలు, దివ్యాంగులు తమ పింఛను ఆలస్యం, విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలు, నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు, పేద కుటుంబాలు ఆశ్రయ ఆరోగ్యశ్రీ వంటి పథకాలపై ఫిర్యాదు చేశారు. ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా పలకరించి, ప్రయోజనవంతమైన మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరోసారి హామీ ఇస్తూ మాట్లాడారు ప్రజల మద్దతుతో గెలిచిన ప్రజా ప్రతినిధిగా, వారి ఆశలకు న్యాయం చేయడం నా ప్రాధాన్యత. చిన్న సమస్య అయినా నన్ను పెద్ద బాధలా కలతపెట్టుతుంది. ప్రజలకు అందుబాటులో ఉండే పాలనే నా ఆలోచన. ఈ ప్రజా దర్బార్ ద్వారా ప్రజల్లో ఆశాజ్యోతి నెలకొంది. ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే స్పందించిన తీరుతో పలువురు తృప్తి వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమైన పాలనకు ఇది నిదర్శనం అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## యూనిట్ ఇన్చార్జీలు బూత్ కన్వీనర్లు నియామకాల కోసం పనిచేస్తున్న పార్టీ శ్రేణులు.



**అనంతగిరి జూన్. 13 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం. అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దొన్ను దొరల ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు సుబ్బారావు. ప్రధాన కార్యదర్శి భీమరాజు. నాయకులు బిడ్డ మహేష్.అప్పలస్వామి.దేముడు నూకరాజు కలిసి అనంతగిరి మండలం లో ఉన్న పంచాయతీలకు యూనిట్ఇన్చార్జీలు. బూత్ కన్వీనర్ల నియామకాల కోసం అరకుపార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు సమాచార సేకరణ చేపట్టి కసరత్తు చేస్తూ పనిలో నిమగ్నమైన నాయకుల దృశ్యం ప్రజా జ్యోతి కంటపడింది.

# గవర్నమెంట్ బ్లడ్ బ్యాంకులో రక్త దానం చేయండి

**పేదలకు బాసటగా నిలవండి**

**గుంతకల్లు ఆర్డీవో ఏ.బి.వి.ఎస్.బి. శ్రీనివాస్**

**రక్తదానం చేసిన గుంతకల్లు ఆర్డీవో గుంతకల్లు ఎమ్మార్వో**




**గుంతకల్లు జూన్ 13 (ప్రజా జ్యోతి):** గవర్నమెంట్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయండి - పేదలకు బాసటగా నిలవాల ని గుంతకల్లు ఆర్డీవో ఏ.బి.వి.ఎస్.బి. శ్రీనివాస్ రక్తదాతలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ నందు జనవిజ్ఞాన వేదిక మరియు ప్రగతి మైత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ సభ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ మరియు గుంతకల్లు తహసిల్దార్ రమాదేవి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ జి.ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, ప్రముఖ సంఘ సేవకులు దాత మేస్త్రి దొడ్డప్ప పాల్గొని ప్రసంగిస్తూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మరియు గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయం లో ఆపరేషన్ల సమయంలో తలసీమియా రోగులకు వివిధ సమస్యలతో రక్తం కోసం ఆసుపత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంకు కు వచ్చే పేద రోగుల కు రక్తం కొరత లేకుండా వారు ప్రైవేట్ బ్లడ్ బ్యాంకుల్లో కొనుక్కోకుండా వారికి ఉచితంగా రక్తం దొరికే విధంగా ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని పేర్కొనడం జరిగింది. త్వరలోనే గుంతకల్లు ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో కాంపోనెంట్స్ ఏర్పాటుకు కృషి చేస్తామని అప్పుడు ఎవరు ప్రైవేట్ బ్లడ్ బ్యాంకుల మీద ఆధారపవలసిన అవసరం ఉండదు అని ప్లాస్మా. ప్యాకెట్ సెల్స్. ప్లేట్లెట్స్ ఉచితంగానే అందుబాటులో ఉంటుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు మొదలుకొని 60 సంవత్సరాల వయసు వరకు రక్తదానం చేయవచ్చునని రక్తదానంపై అపోహలు విడనాడి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే ఎలాంటి జబ్బులు రుగ్మతలు దరిచేరవ న్నారు ముందుగా గుంతకల్లు ఆర్డీవో ఏ బి వి ఎస్ బి శ్రీనివాస్ మరియు ఎమ్మార్వో రమాదేవి తో పాటు పలువురు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంటెండెంట్ ఆజేంద్ర రావు, మెడికల్ ఆఫీసర్ జయవర్ధన్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్లు సత్య, ఉమా దేవి, సాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్, ప్రగతి మైత్రి మహిళా సంఘం ప్రోగ్రాం మేనేజర్ రమేష్.అబ్దుల్ కలాం స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు అబ్దుల్ బాసిద్ జనవిజ్ఞాన వేదిక నాయకులు చిట్టిబాబు, నీలకంఠ, చంద్రశేఖర్, మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి, ప్రగతి మైత్రి మహిళా సంఘం సభ్యులు భూలక్ష్మి, లక్ష్మీదేవి, ఎల్లమ్మ, రాధమ్మ, సరస్వతి, మంగమ్మ, మరియమ్మ, నజరత్ తదితరులు పాల్గొన్నారు.






# గిరిజనుల అభివృద్ధి కోసం సమగ్రప్రణాళిక

**అనంతగిరి జూన్. 13 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్. శంకర్.** దేశంలో వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న ఆదివాసీల అభివృద్ధి కోసం కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలు పవిత్రమైన ప్రణాళికలు రూపొందించాయి. ఆదివాసీల సాధికారతకు దారి తీసే విధంగా పీ.ఎం జూగా. పీ.ఎం జన్మన్. వంటి అభివృద్ధి కార్యక్రమాలు 16.వ తేదీ నుండి మొదలుకొని 27.వ తేదీ వరకు మండలంలో 17.గిరిజన గ్రామాలలో అవగాహన సదస్సు కార్యక్రమాలు జరుగుతాయని అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.వి కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ సభలకు మండల స్థాయి అధికారులను నియమిం చడం జరిగింది. అర్హులైన గిరిజనులకు 123. రకాల కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు ఒకటి. ఆరోగ్య భద్రత కింద ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు. రెండు. విద్యా ప్రాధాన్యత కింద హాస్టల్ వసతి. గృహాలు సర్వ శిక్ష అభియాన్. మూడు ఉపాధి అవకాశాలు కింద ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు స్కిల్ ట్రైనింగ్ ఆర్థిక స్వలంబన. పీ.ఎం జన్ధన్ ఖాతాలు. కిసాన్ కార్డులు. హక్కులు. అటవీ హక్కులు. పట్టాల పంపిణీ. పోషకం.సంక్షేమ పోసన. అభియాన్.రేషన్ కార్డులు వాణిజ్యఅవకాశాలు. మల్టీఫెర్స్ కార్డులు వంటి అభివృద్ధిపలాలు పొందుతారు. ఆడియో వీడియోల ద్వారా ప్రజలను చైతన్యపరచి గిరిజన ప్రజా ప్రతినిధులను భాగ్య స్వామ్యం చేస్తూ ఒక ఉద్యమంల ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని ఎం.పీడీ.వో కుమార్ తెలిపారు.



## ఏపీలో శాంతిభద్రతలు దిగజారాయి.. తిరుపతి ఎంపీ గురుమూర్తి



**జూన్ 13 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** కూటమి ప్రభుత్వం ఏర్పడింది మొదలు రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారాయని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మండిపడ్డారు. అనంతపురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై టిడిపి నేతలు అత్యాచారానికి పాల్పడ్డ ఘటన గూర్చి అరకు ఎంపీ గుమ్మా తనూజ రాణితో కలిసి ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ ని కోరినట్లు ఎంపీ తెలిపారు. రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతుందని, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు, సాక్షి జర్నలిస్ట్ లపై పోలీసు వ్యవస్థని కేంద్రీకరించడం వలన నిఘా కొరవడి రాష్ట్రంలో అరాచకశక్తులు పెట్రేగి పోయారని మహిళల పై, బాలికలపై అత్యాచారాలు పెరిగాయని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల సత్యసాయి, ఆనంతపురం జిల్లాలలో జరిగిన అత్యాచార ఘటనల గూర్చి ప్రస్థావిస్తూ కూటమి అరాచకాలను ఎండగట్టారు. ఈ ఘటనల గూర్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయ మహిళా కమిషన్, జాతీయ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇంతక మునుపు ఫిర్యాదు అయిన హరికృష్ణ పై దాడి పై జాతీయ మానవ హక్కుల సంఘం స్పందించి రెండు వారాలలో నివేదిక పంపాలని ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టిన ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామన్నారు.

## విమాన ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని క్యాండిల్ ర్యాలీ



**పాతపట్నం జూన్ 13 ప్రజా జ్యోతి న్యూస్** అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్ భాయ్ విమానాశ్రయం సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో 265 మంది మరణించిన వారికి నివాళులు అర్పించి, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని పాతపట్నం బస్ స్టాండ్ నుండి ఆల్ ఆంధ్రా రోడ్డు వరకు కొవ్వొత్తులతో ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించడం జరిగింది.

# ప్రజల ఆరోగ్య మేలుకోసం 12 ఏళ్ల యోగా యజ్ఞం



**బాపట్ల, జూన్ 13:** బాపట్ల పట్టణంలోని భీమవారిపాలెం ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన సమగ్ర యోగా శిక్షణా కేంద్రం 13వ వార్షికోత్సవ కార్యక్రమం జనోత్సాహంగా జరిగింది. పదమూడవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ కేంద్ర సేవలను ప్రశంసిస్తూ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి మూలమైన యోగాను 12 ఏళ్లుగా నిరంతరం బోధిస్తున్న యోగ శైలజ నిజంగా ఆదర్శవంతమైన గురువు. ప్రభుత్వ యోగాంధ్ర కార్యక్రమాల్లోనూ, ర్యాలీల్లోనూ చురుకుగా పాల్గొంటూ మహిళలకు మార్గదర్శకంగా నిలిచిన ధూళిపాళ్ల శైలజ అని పేర్కొన్నారు అనంతరం తాంధ్ర ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తాయపాలెం జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, గుంటూరు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సుంకర శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు. శైలజ, శ్రీనివాసరావు లను ఘనంగా దుశ్శాలువాలతో సన్మానించగా, వారు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే జీవితగాధ పుస్తకాలు అందుకున్నారు. శైలజ మాట్లాడుతూ మాజీ సైనికులను గౌరవించడం ఓ గొప్ప అనుభూతి. సమాజానికి చైతన్యం నింపే మార్గం యోగా. అని తెలియజేశారు

# రహదారి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి ఋణపడి ఉంటాం

### బాచుపల్లి బుడగ జంగాల కాలనీ వాసులు





**గుంతకల్లు జూన్ 13 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలం బాచుపల్లి గ్రామం లో బుడగ జంగాల కాలని కి కొన్ని సంవత్సరాలనుండి రహదారి లేక ఇబ్బంది పడ్డారు ఇటీవల గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ని మరియు ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ని బాచుపల్లి గ్రామ బుడగ జంగాల కాలనీ వాసులు కలిసి సమస్యను వివరించడం జరిగింది.స్పందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శుక్రవారం గుత్తి తహశీల్దార్ ని మరియు గుత్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ని బాచుపల్లి గ్రామానికి పంపించి కాలనీ వాసులకు రహదారి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా బుడగ జంగాల కాలనీ వాసులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలనుండి మా సమస్యను ఎంతోమంది ఎమ్మెల్యేలు వచ్చినా పట్టించుకోలేదని ఇప్పుడు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మరియు ఆయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ కి సమస్యను వివరించగానే స్పందించి పరిష్కరించారు వారి ఋణం ఈ జన్మలో మరచిపోమని హృదయ పూర్వక ధన్యవాద ములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ మరియు మండల ముఖ్య నాయకులు మరియు బాచుపల్లి కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ పాలసీకి ఇంత జాప్యమా?

**వెంటనే ప్రకటించి అర్హులందరికీ వెంటనే కార్డులివ్వాలి**
**డబ్ల్యూజేఐ జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్**
**జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలుస్తాం**
**పాత చట్టాలను సవరించాలి**



**హైదరాబాద్:** తెలంగాణలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చే విధివిధానాలను వెంటనే ప్రకటించి , అర్హులైన అందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్ , ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలపై ప్రధాని మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉంటేనే సమాజంలో వారిపట్ల గౌరవం పెరుగుతుందన్నారు. వారుదేశహితం కోసమే పని చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పాత్రికేయుల పాత్ర కీలకమని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తున్నా సామాజిక అంశాల్లో జర్నలిస్టులు వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో ఐక్యత లేకపోవడమే అందుకు కారణమన్నారు. ఆర్థిక భద్రత, ఉద్యోగ భద్రత తదితర అంశాల్లో వెనకబడి జర్నలిస్టులు వెనకబడి ఉన్నారని, దేశమంతా ఇదే స్థితి ఉందన్నారు. వారి పక్షాన పోరాడేందుకే వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఆవిష్కరించిందన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, దేశంలోని అన్ని రాష్ట్రాలలో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్ కు అనుబంధంగా పని చేస్తున్నామని, త్వరలో నేపాల్ కు కూడా విస్తరించబోతున్నట్లు వెల్లడించారు. నేడు విద్యా సదస్సు, పాత్రికేయులకు పురస్కారాలు జాతీయ విద్యావిధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమమే శుక్రవారం సభ ధ్యేయం



**కరీంనగర్ :** మహిళల సంక్షేమమే శుక్రవారం సభ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని దుర్గమ్మగడ్డ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. 3 నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రత్యేక క్యాంపుల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. మహిళలందరూ ఈ పరీక్షలు చేయించుకుని, ఇక్కడ అందించే ఉచిత మందులు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు ప్రతి నెలా నమోదు చేసి శుక్రవారం సభలో ప్రజలకు వినిపిస్తున్నామని అన్నారు. తద్వారా వారి ఆరోగ్య స్థితిగతులను వివరిస్తున్నామని తెలిపారు. ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని, అనవసరంగా డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. తానూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే జన్మించానని తెలిపారు. శుక్రవారం సభలో అవగాహన ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని వెల్లడించారు. అనంతరం దుర్గమ్మ గడ్డ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు కోడిగుడ్డు బిర్యానీతో మధ్యాహ్నం భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, వైద్యాధికారులు సనా, సూపర్వైజర్ రేణుక, ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో తెలంగాణా అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పాలి

**తెలంగాణా ఉద్యమకారుల సమితీ ఛైర్మన్ బండి రమేష్**

**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో తెలంగాణా అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు జరపాలని తెలంగాణా ఉద్యమకారుల సమితీ ఛైర్మన్ బండి రమేష్ సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీతాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో ఓ వినతి పత్రాన్ని పద్మారావు గౌడ్ కు అందించారు. తార్నాక - ఇఫ్లూ కూడలి మధ్య స్మారక స్థూపం ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని బండి రమేష్ తెలిపారు. ఈ అంశం పై సంబంధిత అధికారులతో సంప్రదించి తగిన నిర్ణయం తీసుకుంటామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

## లోక్ అదాలత్ ద్వార సత్వర న్యాయం జరుగుతుంది



**వనపర్తి :** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని, జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులు కక్షిదారులకు రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14.06.2025 వ తారీఖు వరకు వనపర్తి జిల్లా కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహబంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లావ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# దొంగలు దొంగలు కలిశారు దొంగ పిర్యాదులు చేశారు

**తప్పుడు పిర్యాదులు చేయించిన వారిపై పరువు నష్టం దావా తప్పదు**
**నక్క రాజలింగును నిందా ముంచేందుకు కుట్రలు చేస్తున్న దోపిడీ దారులు**
**నిధుల దుర్వినియోగంలో క్రిమినల్ కేసులు తప్పవు**
**చట్టాలు దోపిడీ దారులకు చుట్టాలు కాదు**
**తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపణ**

**ధర్మపురి/బుగ్గారం :** ప్రజలను, ప్రభుత్వ నిధులను దోచుకున్న దొంగలు అంతా కలిసి తనపై తప్పుడు ఆరోపణలతో దొంగ పిర్యాదులు చేయించారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేఖరులతో మాట్లాడారు. బుగ్గారం గ్రామానికి చెందిన నిరుపేద దళిత వృద్ధుడు నక్క రాజలింగు కు మద్యం త్రాగించి, మాయ మాటలు చెప్పి తప్పుడు, అసత్యపు ఆరోపణలతో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనపై పిర్యాదు చేయించారని ఆయన వివరించారు. బుగ్గారం గ్రామ పంచాయతీ లో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం, భూ కబ్జాలు, అక్రమ కట్టడాలు, ఇతర అవినీతి, అక్రమాలను బయట పెట్టినందుకే కుట్ర పూరితంగా తనపై తప్పుడు ఆరోపణలతో నక్క రాజలింగును పావుగా వాడుకుంటున్నారని అన్నారు. నక్క రాజలింగుకు జరిగిన అన్యాయంపై చట్టబద్ధంగా, భారత రాజ్యాంగ బద్దంగా ధర్మంగా న్యాయ పోరాటం జరుగుతుందని వివరించారు. ఆ పోరాటంలో ఫలించే విజయం ద్వారా నక్క రాజలింగు చేకూరే సుమారు రూ.8,40,000 ఎనిమిది లక్షల నలభై వేల రూపాయల లబ్ధిని చెడగొట్టేందుకే ఈ దోపిడీ దారులు కుట్రలు పన్నారని ఆరోపించారు. ఈ దోపిడీ దొంగల్లోని ఒక వ్యక్తే గతంలో కుట్రతో నక్క రాజలింగు కు చెందిన 14 గుంటల భూమిని అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రికార్డుల్లో తొలగించి ఇతరుల పేరున నమోదు చేయించి రాజకీయంగా లబ్ధి పొందినట్లు తెలిసిందన్నారు. నేడు కూడా అదే వ్యక్తి నక్క రాజలింగుకు భూమి రికార్డుల్లో నమోదు కాకుండా అడ్డుకునే కుట్రల్లో భాగమే ఈ ఎత్తుగడలు, ఈ తప్పుడు పిర్యాదులు అని పేర్కొన్నారు. నక్క రాజలింగు ఒక్కడే కాకుండా అనేక మంది ఈ దోపిడీ దొంగల అరాచకాల వలన భూమిని రికార్డుల్లో కోల్పోయారని వారందరికీ న్యాయం జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. నిజంగా న్యాయం కోరుకునే వారు ఇలాంటి అసత్యపు ఆరోపణలతో తప్పుడు పిర్యాదులు చేయరని, అస్సలు విషయాలు క్షుణ్ణంగా తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. త్వరలోనే ఈ దోపిడీ దారుల, దోపిడీ దొంగల నిజ స్వరూపం కూడా బయట పడబోతుందని, వీరివల్ల ఎంతమందికి, ఎంత నష్టం జరిగిందో... బుగ్గారం గ్రామానికి, గ్రామ ప్రజలకు, పేదలకు, దళితులకు కూడా ఈ దోపిడీ దారుల వలన కలిగిన కష్టాలు, నష్టాలు, నిలిచి పోయిన అభివృద్ధి, వీరు అడ్డుకున్న లబ్ధి, అన్ని వివరాలతో తగిన ఆధారాలతో సహా బయట పెడుతామని చుక్క గంగారెడ్డి తెలిపారు. ప్రజలు అందరినీ, అన్నింటినీ ఎప్పటి కప్పుడు గమనిస్తున్నారని త్వరలోనే ప్రజలే ఈ దోపిడీ దొంగలకు తగిన గుణ పాఠం చెప్పి తీరుతారని చుక్క గంగారెడ్డి హితవు పలికారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి కుంటుపడిన విద్యా వ్యవస్థ



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి రాష్ట్రంలో వ్యవసాయం మాత్రమే కాదు విద్యా వ్యవస్థ కూడా కుంటుపడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఋఖీ) విమర్శించారు. వ్యవసాయ రంగం పట్ల నిబద్ధత లేదని, విద్యావ్యవస్థ పట్ల బాధ్యత లేదని మండిపడ్డారు. వానాకాలం సీజన్ మొదలవుతున్నా రైతుభరోసా అమలు విషయంలో ప్రణాళిక లేదని దుయ్యబట్టారు. పాఠశాలలు ప్రారంభమైనా పాలకులు నిర్లక్ష్యం వీడడం లేదని చెప్పారు.అరకొర రుణమాఫీ, ఆచూకీ లేని రైతు భరోసా, అందని రైతుబీమా, ప్రాజెక్టులు పడావు పడ్డాయని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పండగలా మారిన వ్యవసాయం, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరోగమనం వైపు పయనిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెయ్యికిపైగా సంక్షేమ గురుకులాల ఏర్పాటుతో ఎవరెస్టు శిఖరం అధిరోహించిన తెలంగాణ విద్యావ్యవస్థ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అవస్థలు ఎదుర్కొంటున్నదని చెప్పారు.

# బిజినెస్

## ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు



బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి.. బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత కొన్ని రోజుల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మరోసారి లక్ష దాటేందుకు సిద్ధమవుతోంది. ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితితో పాటు అమెరికా చైనా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక బంగారానికి మన భారతీయ సాంప్రదాయంలో ప్రత్యేక స్థానముంది. జూన్ 13న దేశీయంగా తులం బంగారం ధర 99,290 రూపాయల వద్ద ట్రేడవుతోంది. మరో పక్క వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు..లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,440 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,160 రూపాయల వద్ద కొనసాగుతుంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద ఉంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.

## టీఎంసీకి ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల విరాళం



విశాఖపట్నంలో అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు ఐసిఐసిఐ బ్యాంక్, టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ) శంకుస్థాపన చేశాయి. ఇరు సంస్థలు సంయుక్తంగా హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ (హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సీ)లో కొత్త భవనాన్ని ఏర్పాటు చేయనున్నాయి. దీని కోసం ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, టాటా మెమోరియల్ సెంటర్ (ముంబయి) డైరెక్టర్ సుదీప్ గుప్తా సమక్షంలో ఐసిఐసిఐ బ్యాంక్ ఛైర్మన్ ప్రదీప్ కుమార్ సిన్హా కొత్త భవనం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాదాపు 3.9 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ బ్లాక్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. 2027 నాటికి పూర్తి కానున్న ఈ ఎనిమిది అంతస్తుల భవనం ఏడాదికి 3,000 మంది రోగులకు సేవలను అందించనుంది. ప్రస్తుత హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సి ఏడాదికి 6,200 రోగులకు సేవలందిస్తోంది. కొత్త బ్లాక్‌లో 555 పడకలు ఉంటాయని సందీప్ బాత్రా తెలిపారు. విశాఖ, నవీ ముంబయి, న్యూ చండీగఢ్‌లో కొత్తగా మూడు టీఎంసీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తొలుత రూ.1200 కోట్ల విరాళం ఇవ్వాలని యోచించామని.. ప్రస్తుతం పెరిగిన అవసరాల రీత్య రూ.1,800 కోట్లకు పెంచుతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

## 1.80 లక్షల మోసపూరిత లింక్‌లను

# బ్లాక్ చేసిన ఎయిర్‌టెల్



భారతదేశంలోని అత్యంత డిజిటల్‌గా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకటిగా తెలంగాణ స్థానం పొందడంతో, దాని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఆన్‌లైన్ మోసాల ముప్పు పెరిగింది. మోసగాళ్ళు ఫిషింగ్ లింక్‌లు, నకిలీ డెలివరీలు, నకిలీ బ్యాంకింగ్ హెచ్చరికల ద్వారా వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. భారతీ ఎయిర్‌టెల్ తెలంగాణలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుండి కస్టమర్‌లను రక్షించే లక్ష్యంలో గణనీయమైన పురోగతిని ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ద్వారా మోసాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తోంది. ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేయడంలో భాగంగా ఎయిర్‌టెల్ 180,000 కంటే ఎక్కువ హానికరమైన లింక్‌లను బ్లాక్ చేసింది. అలాగే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 5.4 మిలియన్లకు పైగా వినియోగదారులను రక్షించింది. దాని అధునాతన మోస-గుర్తింపు వ్యవస్థను ప్రారంభించిన కేవలం 25 రోజుల్లోనే ఈ ఘనతను సాధించినట్లు ఎయిర్‌టెల్ తెలిపింది. అయితే పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుంచి తెలంగాణలోని వినియోగదారులను రక్షించే వ్యవస్థలో తాము గణనీయమైన పురోగతి సాధించామని ఎయిర్ టెల్ ప్రకటించింది. అన్ని ఎయిర్‌టెల్ మొబైల్, బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లకు స్వయంచాలకంగా ప్రారంభించిన ఈ అధునాతన వ్యవస్థ టెలిగ్రామ్, ఇతర బ్రౌజర్‌లలో లింక్‌లను స్కాన్ చేసి ఫిల్టర్ చేస్తుంది. ఇది ప్రతిరోజూ 1 బిలియన్ లను పరిశీలించడానికి రియల్-టైమ్‌లో మేధస్సును ఉపయోగించుకుంటుంది. అలాగే 100 మిల్లీసెకన్లలోపు హానికరమైన సైట్‌లకు యాక్సెస్‌ను బ్లాక్ చేస్తుంది. మోసగాళ్లు ఇతర లింకులను పంపిస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారు. అలాంటి లింక్‌లను ఎయిర్‌టెల్ గుర్తించి వెంటనే బ్లాక్ అయ్యేలా చర్యలు చేపడుతోంది. ఎయిర్‌టెల్ ఈ సైట్‌ను ప్రమాదకరంగా గుర్తించి బ్లాక్ చేస్తుంది. దీని వల్ల వినియోగదారులు మోసపో కుండా రక్షించేందుకు దోహదపడుతుందని ఎయిర్‌టెల్ తెలిపింది. ఈ రియల్-టైమ్ ఇంటర్‌సెప్షన్ వినియోగదారులు అన్ని రకాల మోసాలకు బలైపోకుండా నిరోధిస్తుంది. ఈ సందర్భంగా ఎయిర్‌టెల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సిఇఒ అజయ్ అనంతపద్మనాభన్ మాట్లాడుతూ.. మా కస్టమర్లను అన్ని రకాల మోసాల నుండి రక్షించడం మా అత్యున్నత ప్రాధాన్యత.. ఈ పరిష్కారాన్ని ఉచితంగా అందించడానికి అంకితభావంతో ఉన్నాము.. ఈ ప్రాంతంలో మా సామర్థ్యాలను మెరుగుపరచడానికి, మా కస్టమర్ల అత్యవసర అవసరాలను తీర్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఞ×-ఆధారిత మోస గుర్తింపు వ్యవస్థ చాలా అవసరం. మా పరిష్కారం తెలంగాణలోని కస్టమర్లకు సైబర్ మోసానికి వ్యతిరేకంగా బలమైన రక్షణను అందిస్తుందని, వారు డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌ను హామీతో నావిగేట్ చేయడానికి వీలు కల్పిస్తుందని తాము విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, డిజి అండ్ డైరెక్టర్, ఐపిఎస్, శిఖా గోయెల్ మాట్లాడుతూ.. తెలంగాణలో సైబర్ సెక్యూరిటీ చొరవ మోసాలను పరిష్కరించడానికి దాని ప్రయత్నాలను విస్తృతం చేస్తోందన్నారు. వినియోగదారులకు ఎలాంటి సైబర్ మోసాలు జరుగకుండా భద్రతా చర్యలను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.

# అల్పెన్ లిబే తొలి లిక్విడ్ చాకో ఫిల్డ్ పాప్




అల్పెన్ లిబే ఎక్లైర్స్ ను కుటుంబాలు ఎంతో కాలంగా ఇష్టపడుతున్నాయి. దాని సిగ్నేచర్ సమృద్ధి, లిక్విడ్ చాకొ వంటి సెంటర్ - వినియోగదారులు ప్రేమించి ఆశించే ఆనందం హాల్ మార్క్ భోగలాలసత్వం. ఈ దిగ్గజపు అనుభవం ఆధారంగా, అల్పెన్ లిబే ఇప్పుడు చాకొ వంటి లిక్విడ్ ఫిల్లింగ్ తో భారతదేశపు మొదటి లాలీపాప్ - అల్పెన్ లిబే ఎక్లైర్స్ పాప్ విడుదల చేసి సరికొత్త రూపంలో అదే చాకొ వంటి ఆనందాన్ని తెచ్చింది.రూ.5కి, ఎక్లైర్స్ పాప్ ప్రీమియం ఇంద్రియాల అనుభవం అందిస్తుంది - సమృద్ధియైన, సెంటర్ లో ప్రవహించే చాకొ వంటి దానితో ప్రసిద్ధి చెందిన నమిలే కారామెల్ ఎక్స్ టీరియర్ ను కలిపింది. ఇది ఏ సమయంలోనైనా తమ కోరికలను సంతృప్తిపరచుకోవాలని కోరుకునే యువత, యుక్త వయస్కుల వారి కోసం సౌకర్యవంతంగా, ప్రయాణిస్తూనే నమలదగిన రూపంలో, రూపొందించబడింది. మీరు దానిని నెమ్మదిగా ఆస్వాదిస్తున్నా లేదా ఆ ఒక్క, ఆనందకరమైన బైట్ ను ఎంచుకున్నా, ఎక్లైర్స్ పాప్ రోజూవారీ చిరుతిండిని స్వచ్ఛమైన చాకొ వంటిది ఆనందంగా మారుస్తుంది. "అల్పెన్ లిబే ఎక్లైర్స్ పాప్ తో, అత్యంతగా ఇష్టపడిన అనుభవాన్ని కొత్త, సౌకర్యవంతమైన రూపంలోకి విస్తరించడమే మా లక్ష్యం. ఎక్లైర్స్ చాకొ వంటిది సెంటర్ ను ఎంత లోతుగా ప్రేమించారో మాకు తెలుసు. ఈ ఉత్పత్తి అన్ని విధాల ఆ లాలసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తుంది. యువత, యుక్త వయస్సుకల వారు సమృద్ధియైన, మరింత లీనమయ్యే ట్రీట్స్ ను రోజూవారీ రూపాల్లో కూడా కోరుకుంటున్నారు %-% ఎక్లైర్స్ పాప్ అక్షరాలా అది మాత్రమే. ఇది ఒంపు తిరిగినది కాదు, వారు ఇప్పటికే ఆనందిస్తున్న దానికి సహజమైన అభివృద్ధి," అని గుంజన్ ఖేతన్, డైరెక్టర్ మార్కెటింగ్, పర్ఫెట్టి వాన్ మిల్లే ఇండియా అన్నారు.

# స్పోర్ట్స్

## రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఆలౌట్..

# సఫారీలను ఊరిస్తున్న లక్ష్యం!




తొలి రోజు నుంచి ఊహించని మలుపులతో ఆసక్తి రేపుతున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ క్లైమాక్స్‌కు చేరింది. రెండు రోజులుగా ఆధిపత్యం చేతలు మారుతూ వచ్చిన పోరులో విజేత ఎవరో తేలిపోనుంది. తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగుల ఆధిక్యం సాధించిన ఆస్ట్రేలియా.. రెండో ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్‌తో మ్యాచ్‌పై పట్టు బిగించింది. సఫారీ పేసర్లు కగిసో రబడ(4-59), లుంగి ఎంగిడి(3-38)ల ధాటికి ప్రధాన బ్యాటర్లు పెవిలియన్ చేరినా.. వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ(43), మిచెల్ స్టార్క్(58 నాటౌట్)ల అసమాన పోరాటంతో జట్టును ఆదుకున్నారు. సఫారీ పేసర్లకు ఎదురొడ్డిన ఈ జోడీ రెండో పట్టుదలగా ఆడింది. మూడో రోజు లియన్(2)ను రబడ ఔట్ చేశాక హేజిల్‌వుడ్(17) జతగా స్టార్క్ ప్రత్యర్థి బౌలర్లను విసిగించాడు. అజేయ అర్ధ శతకం బాదిన ఈ స్పీడ్‌స్టర్ పదో వికెట్‌కు 59 రన్స్ రాబట్టాడు. మరికాసేపట్లో లంచ్ అనగా ఈ ద్వయాన్ని.. మర్క్‌రమ్ విడదీశాడు. దాంతో, 207 వద్ద కంగారూ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. తొలిసారి ఐసీసీ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న దక్షిణాఫ్రికాకు విజయం కోసం 282 పరుగులు అవసరం. బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్ మీద సఫారీ బ్యాటర్లు నింపాదిగా ఆడితే టెస్టు గదను ముద్దాడడం సాధ్యమేనంటున్నారు విశ్లేషకులు.

### రబడ, ఎంగిడి జోరుతో..

సెషన్ సెషన్‌కు ఆధిపత్యం మారతూ వస్తున్న ఫైనల్లో రెండో రోజు టీ సెషన్ తర్వాత దక్షిణాఫ్రికా పట్టుబిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో 138 ఆలౌటైన సఫారీ టీమ్.. అనంతరం బౌలర్ల విజృంభణతో ఆసీస్‌ను ఆలౌట్ అంచున నిలిపింది. పేస్‌కు అనుకూలిస్తున్న పిచ్ మీద కగిసో రబడ(2-15), లుంగి ఎంగిడి(3-35)లు కంగారూ బ్యాటర్లకు దడ పుట్టించారు. రబడ(4-59) ప్రత్యర్థిని ఆదిలోనే దెబ్బకొట్టాడు. డేంజరస్ ఉస్మాన్ ఖవాజా(6), కామెరూన్ గ్రీన్(0)లను ఔట్ చేసి కంగారూలకు షాకిచ్చాడు. ఆ తర్వాత లుంగి ఎంగిడి(3-38) తన మ్యాజిక్ చూపిస్తూ స్టీవ్ స్మిత్(13)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. కాసేపటికే మల్డర్ సూపర్ బాల్‌తో ట్రావిస్ హెడ్()ను బౌల్డ్ చేయగా..64కే ఐదో వికెట్ పడింది. వరుసగా వికెట్లు పడుతున్న జట్టును ఆదుకుంటాడనుకున్న కమిన్స్(6)ను ఎంగిడి బౌల్డ్ చేసి వాళ్ల కష్టాలను మరింత పెంచాడు. ఈ ఇద్దరి విజృంభణతో కమిన్స్ సేన ఒకదశలో 73కే ఏడు వికెట్లు కోల్పోయి.. మ్యాచ్‌ను చేజార్చుకునే ప్రమాదంలో పడింది. ప్రధాన ఆటగాళ్లంతా పెవిలియన్ చేరిన వేళ వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ(43) ఒంటరిపోరాటం చేశాడు. మిచెల్ స్టార్క్(58 నాటౌట్)తో కలిసి జట్టును ఆదుకున్నాడు. కంగారూ జట్టు ఆధిక్యాన్ని 200కు పెంచిన క్యారీని రబడ ఔట్ చేసి 8వ వికెట్ అందించాడు. చివరి రెండు వికెట్లకు ఎక్కువ సమయం పట్టదని అనుకున్నారంతా. కానీ, స్టార్క్ అసమాన పోరాటంతో ఆకట్టుకున్నాడు. లియాన్(2) సైతం వికెట్‌ను కాపాడుకోగా ఆసీస్ ఆలౌట్ ప్రమాదం తప్పించుకుంది. ఓవర్‌నైట్ స్కోర్ 144-8తో మూడో రోజు బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌ను తొలి సెషన్ మొదలైన కాసేపటికే నాథన్ లియాన్(2)ను రబడ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత హేజిల్‌వుడ్(17)తో కలిసి మిచెల్ స్టార్క్(58 నాటౌట్) జట్టు స్కోర్ 230 దాటించాడు. సఫారీ బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ.. బౌండరీలతో అలరించిన ఈ స్పీడ్‌స్టర్ అర్ధ శతకంతో ఆసీస్ ఆధిక్యాన్ని 280కి పెంచాడు. జిడ్డులా క్రీజును అంటుకుపోయిన ఈ ద్వయాన్ని మర్క్‌రమ్ విడదీయడంతో 207 వద్ద కమిన్స్ సేన ఇన్నింగ్స్ ముగిసింది.

## న్యూజిలాండ్‌తో వైట్‌బాల్ సిరీస్..
## ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్!



ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత పురుషుల జట్టు వచ్చే ఏడాది ఆరంభంలో స్వదేశంలో కీలక సిరీస్‌లు ఆడనుంది. జవనరిలో న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఎనిమిది మ్యాచ్‌ల సిరీస్ కోసం కివీస్ రానున్న నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వేదికలను ఖరారు చేసింది. శుక్రవారం చూచాయగా 8 స్టేడియాలను బీసీసీఐ ఎంపిక చేసింది. ఇందులో ఉప్పల్ స్టేడియం కూడా ఉండడం హైదరాబాద్‌లోని అభిమానులకు తీపికబురులాంటిదే. న్యూజిలాండ్‌తో భారత జట్టు మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. అన్నీ వైట్‌బాల్ మ్యాచ్‌లే కావడంతో ముందస్తుగానే వేదికలను ఖరారు చేసింది భారత బోర్డు. హైదరాబాద్ జైపూర్, మొహాలీ, ఇండోర్, రాజ్‌కోట్, గువాహటి, త్రివేండ్రం, నాగ్‌పూర్ వేదికగా మ్యాచ్‌లు జరపాలని బీసీసీఐ నిర్ణయించింది. జూన్ 14 శనివారం జరుగబోయే బీసీసీఐ సమావేశంలో వేదికలు, మ్యాచ్ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

### రెండు టెస్టుల సిరీస్

కివీస్‌తో సిరీస్ అనంతరం అక్టోబర్‌లో వెస్టిండీస్, టీమిండియాల మధ్య రెండు టెస్టుల సిరీస్ జరుగనుంది. ఆ వెంటనే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో వైట్ బాల్ సిరీస్ ఉంటుంది. ఈమధ్యే విండీస్, సఫారీ సిరీస్ వేదికలను మార్చిన విషయం తెలిసిందే. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో పిచ్, ఔట్ ఫీల్డ్ మరమ్మతుల నేపథ్యంలో వెస్టిండీస్‌తో టెస్టులను అహ్మదాబాద్, ఢిల్లీలో జరపాలని బీసీసీఐ భావిస్తోంది. ఇక దక్షిణాఫ్రికాతో రెండు టెస్టులకు ఈడెన్ గార్డెన్స్, గువాహటి వేదిక కానుండగా.. మూడు వన్డేలను రాంచీ, రాయ్‌పూర్, వైజాగ్‌లో నిర్వహించనున్నారు.

## ఫ్యామిలీ ఎమర్జెన్సీ..
## భారత్‌కు తిరిగొచ్చిన గౌతం గంభీర్



భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ మరో వారం రోజులలో ఆరంభం కానుంది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది. ఇప్పటికే ఇంగ్లండ్‌పై అడుగుపెట్టిన భారత జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. నేటి నుంచి భారత సీనియర్ టీమ్-ఇండియా 'ఎ' జట్ల మధ్య వార్మాప్ మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలో భారత జట్టుకు భారీ షాక్ తగిలింది. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా తిరిగి భారత్‌కు వచ్చేసినట్లు తెలుస్తోంది. రెవ్‌స్పోర్ట్జ్ రిపోర్ట్ ప్రకారం.. గంభీర్ తల్లికి గుండెపోటు వచ్చినట్లుగా సమాచారం. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని, ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లుగా సదరు రిపోర్ట్ పేర్కొంది. ఈ క్రమంలోనే గంభీర్ హుటాహుటిన స్వదేశానికి వచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే గంభీర్ తిరిగి ఎప్పుడు ఇంగ్లండ్‌కు వెళ్తాడన్నది ఇంకా క్లారిటీ లేదు. తొలి టెస్టుకు ప్రారంభానికి ముందే జట్టుతో గంభీర్ తిరిగి కలిసే అవకాశముంది. కాగా వైట్‌బాల్ సిరీస్‌లలో కోచ్‌గా విజయవంతమైన గౌతీ.. టెస్టుల్లో మాత్రం ఇప్పటివరకు ఇంకా తన మార్క్‌ను చూపించలేకపోయాడు. అతడి నేతృత్వంలో భారత జట్టు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో ఘోర పరాభావాలను మూటకట్టుకుంది. దీంతో ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్ గంభీర్‌కు చాలా కీలకం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి స్టార్ ఆటగాళ్లు లేని యువ భారత జట్టు ఇంగ్లండ్ గడ్డపై ఎలా రాణిస్తుందో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. భారత కొత్త టెస్టు జట్టు కెప్టెన్‌గా యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ ఎంపికైన సంగతి తెలిసిందే.

# రామాయణ్‌ను వదిలేసుకున్న ప్రియాంక

## శూర్పణఖగా రకుల్!



ప్రస్తుతం తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రాల్లో రామాయణ్ ఒకటి. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సౌత్ స్టార్ హీరోయిన్ సాయిపల్లవి సీతగా నటిస్తోంది. కన్నడ స్టార్ యశ్ రావణుడి పాత్ర పోషిస్తున్నాడు. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇదివరకే మొదలైంది. వచ్చే ఏడాది దీపావళికి తొలి భాగాన్ని, 2027లో రెండో భాగాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారు.

**ప్రియాంక అవుట్**

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఫిల్మీదునియాలో చక్కర్లు కొడుతోంది. రావణుడి చెల్లెలు శూర్పణఖ పాత్ర కోసం స్టార్ హీరోయిన్లను సంప్రదించారట! మొదట ఈ అవకాశం గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాను వరించిందట. కానీ, తన చేతిలో ఉన్న ?ప్రాజెక్టులతో ఆమె ఫుల్ బిజీగా ఉందట. దీంతో రామాయణ్ చిత్రయూనిట్.. ప్రియాంకను వదిలేసి రకుల్ ప్రీత్ సింగ్‌ను శూర్పణఖ పాత్ర కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంత పెద్ద ప్రాజెక్టులో భాగం కావడం కంటే సంతోషం ఇంకేముంటుందని రకుల్ వెంటనే రామాయణ్‌కు ఓకే చెప్పినట్లు భోగట్టా!

రామాయణ్..

ఈ క్రమంలో ఆమెకు లుక్ టెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాల్సి ఉంది. రామాయణ్ విషయానికి వస్తే సన్నీ డియోల్ హనుమంతుడిగా, లారా దత్తా కైకేయిగా కనిపించనున్నారు. ఇక ప్రియాంక చోప్రా.. ప్రస్తుతం రాజమౌళి- మహేశ్‌బాబు (%యూవీదీ%29) సినిమాతో బిజీగా ఉంది. అటు రకుల్.. చివరగా మేరే హజ్బెండ్ కీ బీవీ మూవీలో కనిపించింది. ప్రస్తుతం ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాల్లో నటిస్తోంది.

# ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నా..



దక్షిణాదిలో తాను క్యాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో చెప్పిన మాటలు నిజమేనని మరోసారి 'దంగల్' నటి ఫాతిమా పేర్కొంది. కానీ, తను చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపింది. ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నానని క్లారిటీ ఇచ్చింది. అతను ఒక ఏజెంట్ కావచ్చు లేదా చిన్న నిర్మాత కావచ్చని చెప్పింది. కానీ, దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పుపట్టలేదని స్పష్టత ఇచ్చింది. ఒకరి గురించి చెప్పిన మాటలను కొందరు అదేపనిగా అక్కడి పరిశ్రమ మొత్తాన్ని ఆపాదిస్తూ ప్రచారం చేయడం చాలా తప్పని పేర్కొంది. ' కాస్టింగ్ కౌచ్ అనేది ప్రతి పరిశ్రమలో ఉంది. అనేక రంగాలలో కూడా ఇలాంటి వాతావరణమే ఉంది. దారి వెంట వెళ్తున్న ఒక స్త్రీని అదేపనిగా చూస్తూ ఆమెను తప్పుగ చూసే వారు ఎందరో ఉన్నారు. వాటిని దాటుకుని నేటి మహిళ ముందుకు వెళ్తుంది.' అని ఆమె చెప్పింది. అమిర్ ఖాన్ నటించిన దంగల్ మూవీతో నటి ఫాతిమాకు మంచి గుర్తింపు వచ్చింది. గీతా ఫోగట్ పాత్రలో ఆమె అదరగొట్టేసింది. 2015లో ఆమె తెలుగులో నటించిన 'నువ్వు నేను ఒకటవుదాం' చిత్రం విడుదలైంది. ఆ మూవీ తర్వత మరో సినిమా చేస్తున్న క్రమంలోనే ఒక నిర్మాత నుంచి కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో ఇలా చెప్పింది. ' హైదరాబాద్‌లో నేను చిన్నస్థాయి నిర్మాతలను కలుసుకున్నాను. ఒక హౌటల్‌లో దిగాను. ఆ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి నాతో మాట్లాడారు.

# కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా



చిత్రం ప్రీ రిలీజ్ తాజాగా వాయిదా పడింది. త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని మేకర్స్ ప్రకటించారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మల్టీ లింగ్వేల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇందులో భాగంగానే నేడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో పాటు ట్రైలర్ లాంఛ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ క్రమంలోనే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరుగడంతో 241 మంది మరణించారు. దీంతో వారికి నివాళులు అర్పిస్తూ.. ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసుకుంది చిత్రయూనిట్. త్వరలోనే కొత్త తేదీతో ముందుకు రాబోతున్నట్లు ప్రకటించింది.

# మూడు రోజుల ముందే ఇలా జరిగిందేంటి?



ప్రభాస్ 'రాజాసాబ్' సినిమా టీజర్.. ఈ నెల 16న రిలీజ్ చేస్తామని కొన్నిరోజుల క్రితం ప్రకటించారు. దీంతో అభిమానులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సమయంలో అనుకోనిది జరిగింది. ఎవరో టీజర్‌ని లీక్ చేశారు. దీంతో ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో మూవీ టీమ్ అలెర్ట్ అయిపోయింది. హెచ్చరిస్తూ ట్వీట్ చేసింది. రాజాసాబ్ కంటెంట్ ఎవరి సోషల్ మీడియాలోనైనా కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలానే అకౌంట్ సస్పెండ్ చేస్తాం. అందరూ మాకు సహకరిస్తారని అనుకుంటున్నాం' అని మూవీ టీమ్ ట్వీట్ చేసింది. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాని ఈ ఏడాది డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు కొన్నిరోజుల క్రితమే అనౌన్స్ చేశారు. హారర్ కామెడీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ నటించారు. సంజయ్ దత్ విలన్‌గా చేశాడు. తమన్ సంగీతమందించాడు. ఇప్పటికే చాన్నాళ్లుగా షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటం వల్ల ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల్లో రాబోయే టీజర్‌తో మూవీ కంటెంట్ ఏంటనేది క్లారిటీ వస్తుంది




# ఓటీటీలోకి వచ్చేసిన 'రానా నాయుడు 2'

విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన 'రానా నాయుడు' వెబ్ సిరీస్ సీజన్ 2 తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది. అమెరికన్ సిరీస్ రే డోనవన్‌కి రీమేక్‌గా వచ్చిన ఫస్ట్ సీజన్ మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీనికి కొనసాగింపుగా రెండో సీజన్‌ను తీసుకువచ్చారు మేకర్స్. కరణ్ అంశుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో సుర్వీన్ చావ్లా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, గౌరవ్ చోప్రా, ప్రియ బెనర్జీ, రాజేష్ జైస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



# 'కుబేరా' ప్రీ రిలీజ్ ఈవెంట్.. కొత్త డేట్ ఇదే.!

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర' పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు మేకర్స్. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com